సాక్షి 24|7

జగిత్యాల

సోమవారం 1-1-2018



కొత్త సంవత్సరంలో

మరింత అభివృద్ధి

- గొర్రెల పంపిణీలో జిల్లా ప్రథమం..
- పదో తరగతి ఫలితాల్లో మొదటి స్థానం
- హరితహారం కోసం 1,854 ప్రత్యేక దళాలు
- కలెక్టర్ శరత్

జగిత్యాలటౌన్: కొత్త సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి చెందేలా కృషిచేస్తామని కలెక్టర్ శరత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. 2017లో జిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందన్నారు. భూసమస్యల పరిష్కారం కోసం జమీన్‌బందీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలోభూ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ ప్రారంభించిందని పేర్కొన్నారు. డిసెంబర్ 31లోగా పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించామని తెలిపారు. త్వరలోనే మ్యానువల్ పహణీలు లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. గొర్రెల పంపిణీ పథకంలోనూ జగిత్యాల రాష్ట్రంలో

- మిగతా 15లో ▸



జగిత్యాల: న్యూ ఇయర్ వేడుకల్లో విద్యార్థినులు

వెల్‌కం.. వెల్‌కం 2018

కాలగమనంలో మరో వత్సరం గతించింది. కోటి ఆశలు.. కొంగొత్త ఊసులతో 2018 సంవత్సరం స్వాగతం పలుకుతోంది. కొత్త సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు జిల్లా వ్యాప్తంగా పిల్లా... పాప.. చిన్నా...పెద్ద సిద్ధమయ్యారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరి సంకల్పం నెరవేరాలని.. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ.. హ్యాపీ న్యూ ఇయర్...

లోపలిపేజీల్లో..



బల్దియాల్లో

'నామినేషన్' పనులు

- స్వయం సహాయ సంఘాలు, కాంట్రాక్టర్లకు కేటాయింపు
- అత్యవసరమైతే రూ.5 లక్షల పనులు చేపట్టవచ్చు
- జీవో నంబర్ 91 జారీ..
- కలెక్టర్‌కు అన్ని అధికారాలు..
- సభ్యులుగా మున్సిపల్ కమిషనర్, డీఈలు, ఏఈలు

- జగిత్యాల

- వివరాలు 2లో ▸

మినీ FOCUS

లైన్ క్లియర్

-7లో ▸



నేటి నుంచి కోరుట్లలో

నిత్య జనగణమన

- ఒకేసారి 101 జెండాల ఎగురవేత
- లిమ్కా.. తెలుగు బుక్ రికార్డ్స్ పరిశీలకుల రాక

- వివరాలు 16లో ▸

బల్దియాల్లో నామినేషన్ పద్ధతిలో పనులు

జగిత్యాల: మున్సిపాలిటీల్లో ఇకనుంచి నామినేషన్ పద్ధతిలో పనులు కేటాయించనున్నారు. పట్టణాల్లో అత్యవసమైతే రూ.5 లక్షల పనులను కేటాయించేలా ప్రభుత్వం ఉత్తర్వు నంబర్ 91 జారీ చేసింది. అత్యవసరంగా పనులు చేపట్టాలంటే వాటిని కేటాయించే అధికారం కలెక్టర్ స్థాయిలో ఉంటుంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా నామినేషన్‌పై పనులు చేపట్టే వీలుంది. ఇప్పటివరకు ఎలాంటి మున్సిపాలిటీల్లో లేదు. కొత్తగా మున్సిపాలిటీల్లోనూ నామినేషన్‌పై పనులు కేటాయించేలా చర్యలు చేపట్టారు. ఈమేరకు ఉత్తర్వులు జారీ కావడంతో కాంట్రాక్టర్లు ఉత్సాహం రేకెత్తిస్తోంది. జిల్లాలో గ్రేడ్–1 మున్సిపాలిటీగా ఉండగా కోరుట్ల, మెట్‌పల్లి బల్దియాలు ఉన్నాయి.

లక్ష వరకే కేటాయింపు...

ప్రస్తుతం రూ.లక్ష వరకు చేపట్టే పనులైతే ఈ–ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కాకుండా బల్దియాలనే టెండర్ నిర్వహిస్తుంటారు. రూ.లక్ష దాటిందంటే ఆన్‌లైన్ ద్వారానే టెండర్ నిర్వహించాల్సి ఉంటుంది. తాజాగా రూ.5లక్షల వరకు నామినేషన్ పద్ధతిన పనులు అప్పగించేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం రూ.5 లక్షలు ఇచ్చే అవకాశం ఉండటంతో మరింత పనులు అయ్యే అవకాశముంది.

స్వయం సంఘాలకు... కాంట్రాక్టర్లకు..

పురపాలక సంఘాలు రూ.5లక్షల వరకు నామినేషన్ పద్ధతిన స్వయం సహాయక సంఘాలు, వార్డు కమిటీలు, సొసైటీలకు అప్పగించనున్నారు. కాంట్రాక్టర్లకు సైతం

రొటేషన్ పద్ధతిలో కాంట్రాక్టర్లకు కేటాయింపు

రోస్టర్ పద్ధతిలో పనులు అప్పగించేలా నిబంధనలు వర్తించనున్నాయి. పనుల ఆమోదం కోసం ఒక కమిటీ ఏర్పడుతుంది. ఆ కమిటీకే అధికారం ఉంటుంది. మున్సిపల్ కమిషనర్‌తోపాటు డీఈలు, ఏఈలు సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉంటారు.

సిరిసిల్లక్రైం: మీ ఇంటికి తాళం వేశారా..అయితే పక్కింటి వారికి కాస్త చెప్పి వెళ్లిండి. లేకుంటే మీరు తిరిగొచ్చే లోపే మీ ఇల్లు గుల్ల కావచ్చు. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలు జరుగుతున్నాయి. గత నెలలో వరుసగా మూడు రోజులు క్రిస్మస్ సెలవులు రావడంతో ఇళ్లకు తాళం వేసి బంధువుల వద్దకు వెళ్లిన వారి ఇళ్ల తాళాలు పగిలిపోయాయి. బీరువాలో సొమ్ము మాయమవుతోంది. చోరీకి గురవుతున్న సొమ్మును రికవరీ చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నప్పటికీ అసలు రాత్రి వేళ గస్తీ పెంచితే దొంగతనాలను నివారించవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. డిసెంబర్‌లో వరుస దొంగతనాలు జరిగిన నేపథ్యంలో ప్రత్యేక కథనం.

- వరుస దొంగతనాలతో బెంబేలు
- సెలవులు వస్తే ముచ్చెమటలు
- రాత్రి నిఘా పెంచాలంటున్న జనం



తాళముంటే తస్కరణే!

దొంగతనాలు.. రికవరీ

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2017లో 90 దొంగతనాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. బంగారం వెండితోపాటు పలు ఆభరణాలు, టీవీలు చోరీకి గురికాగా వాటి విలువ రూ.15.31లక్షలు ఉన్నట్లు పోలీస్ శాఖ వెల్లడించింది. దొంగలను అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి రూ.14.97లక్షలు రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు. దొంగతనం జరిగిన తర్వాత దొంగలను అరెస్టు చేయడం, సొమ్ము రికవరీ చేయడం కంటే ముందస్తుగా గస్తీ పెంచితే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, డ్రంకెన్‌డ్రైవ్‌పై అధికంగా దృష్టి పెట్టినట్లు కేసు నమోదు, జరిమానాలతోనే తెలుస్తుంది.

మైనర్లు అధికం

దొంగతనాలు చేస్తూ ఇప్పటి వరకు పట్టుబడిన వారిలో ఎక్కువగా మైనర్లు, స్థానికులే ఉన్నట్లు పోలీసుల రికార్డులు తెలుపుతున్నాయి. స్థానికంగా ఉంటూ జులాయిగా తిరిగే వారే తాళం వేసిన ఇళ్ల సమాచారం సేకరిస్తూ చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులకు చిక్కుతున్న వారితో బహిర్గతమైంది. దీనికి తోడు చిన్నపాటి వస్తువులు అమ్మేందుకు గల్లీల్లో తిరిగే వారు సైతం దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. అయితే ఎక్కువమట్టుగా ఇతర ప్రాంతాలకు చెందిన వారు ముఠాలుగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఓ పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. సిరిసిల్ల, జగిత్యాల, సిద్దిపేట జిల్లాలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు.

అవగాహన అవసరం



వరుస సెలవులు, పండుగలు ఉన్న సమయంలో ఇంటి యజమానులు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించి దొంగతనాలకు చెక్ పెట్టవచ్చు. ఇంటిలో ఎవరు లేకుంటే ఆ విషయాన్ని సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించడం ద్వారా ఆ ప్రాంతంలో పోలీసుల గస్తీ అధికంగా ఉంటుందనే విషయం తెలుసుకోకపోవడం ప్రధాన సమస్య. పోలీస్‌శాఖ సైతం ఈ దిశగా అవగాహన కల్పించకపోవడం కూడా ఓ సమస్యే.

బుగ్గారంలో పలు ఇళ్లలో చోరీ

బుగ్గారం(ధర్మపురి): బుగ్గారంలో శనివారం అర్ధరాత్రి పలు ఇళ్లలో భారీ చోరీ జరిగింది. ఏడు ఇండ్లతో పాటు, ఒక చికెన్ సెంటర్‌లో దొంగలు చొరబడి చోరీకి యత్నించగా మూడు ఇళ్లలో ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లారు. ఆదివారం తెల్లవారుజామున స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు చోరీకి గురయిన ఇళ్లను పరిశీలించారు. గ్రామానికి చెందిన కప్పల పోశవ్వ ఇంట్లో రూ. 1, 30 లక్షల నగదు, రెండుతులాల బంగారం, 75 తులాల వెండి, ఆదిమల్ల లక్ష్మీ ఇంట్లో తులంబంగారం, రూ. 1500 నగదు, పోగుల ఎల్లవ్వ ఇంట్లో అర్ధతులం బంగారం చోరీకి గురైందని ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్పీ అనంతశర్మ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిపారు.

ఇటీవల జరిగిన దొంగతనాలు

- జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఓ కుటుంబం గత ఆదివారం సెలవు కావడంతో తల్లిగారింటికి వెళ్లగా..దొంగలుపడి దాదాపు రూ.50వేల విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లారు.
- కోరుట్ల మండలం గుమ్లాపూర్‌కు చెందిన ఓ మహిళ, బంధువుల ఇంటికి వెళ్లగా.. ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు, రూ.5వేల నగదు ఎత్తుకెళ్లారు.
- క్రిస్మస్‌కు ముందు వచ్చిన వరుస సెలవులతో పలువురు ఉద్యోగస్తులు సిరిసిల్ల నుంచి వారి స్వగ్రామాలకు వెళ్లారు. ఇదే అదనుగా దొంగలు తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడ్డారు. రూ.3లక్షల వరకు ఆస్తిని కొల్లగొట్టారు. సిరిసిల్ల పాతబస్టాండ్ ఏరియాలో బ్యాగుల దొంగతనం, పిక్‌ప్యాకెటింగ్ ఘటనలతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

నైట్ పెట్రోలింగ్ పెంచుతాం



వరుస దొంగతనాలు జరుగుతున్నక్రమంలో నైట్ పెట్రోలింగ్ పెంచుతాం. సిరిసిల్లతోపాటు జగిత్యాల, సిద్దిపేట జిల్లాల్లోనూ ఒకే రోజు వరుసగా పలు ఇళ్లల్లో దొంగతనాలు జరిగాయి. వాటిపై సమీక్షించాం. ఇదంతా ఓ గ్రూప్ సభ్యుల పనిగా ప్రాథమిక అంచనాకు వచ్చాం. దొంగతనాల నివారణపై కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాం.

– వెంకటరమణ, డీఎస్పీ, రాజన్న సిరిసిల్ల

జిల్లాల్లో మహబూబ్‌నగర్ గ్యాంగ్

కోరుట్ల: ఆ గ్యాంగ్ ఊళ్లోకి వచ్చిందంటే చాలు.. ఒక్క ఇంటిలో చోరీతో సరిపెట్టుకోదు. ఏకకాలంలో ఐదు నుంచి పది ఇళ్లలో చోరీలకు పాల్పడుతూ బీభత్సం సృష్టిస్తుంది. ఒకరిద్దరు కాదు.. కనీసం ఏడుగురు సభ్యులతో ఉన్న ఈ ముఠా మహబూబ్‌నగర్ పరిసరాల్లోని అంతర్ రాష్ట్ర దొంగల ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. 'ఎర్కల గ్యాంగ్'గా పోలీసులు పిలుచుకునే ఈ ముఠా వారంరోజులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో హల్‌చల్ చేస్తుంది.

శివారు ఇళ్లే టార్గెట్..

ఈ గ్యాంగ్ ముఠా సభ్యులు ఏదైనా ఓ ఊళ్లోకి వెళ్లి ఎవరికి వారు విడిపోయి పొద్దంతా ఊరిలో తిరుగుతారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లను గమనిస్తారు. ఒక ఊళ్లో కనీసం పదితాళం వేసి ఉన్న ఇళ్లను దొంగతనం చేస్తారు. అక్కడి నుంచి వేరే గ్రామానికి వెళ్లిపోతారు.

పోలీసులకు సవాల్..

వారం వ్యవధిలో వరుసగా చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ దొంగల ముఠాను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటుచేసినట్లు తెలిసింది. జిల్లాలోని గుమ్లాపూర్, చల్‌గల్, బుగ్గారం గ్రామాల్లో దొంగలకు చెందిన ఆనవాళ్ల కోసం డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంల సాయంతో పోలీసులు ఆరా తీస్తున్నారు.

అనుమానం పెనుభూతమై..

- భార్య, కుమారుడిని హత్య చేసిన భర్త
- హుజూరాబాద్ మండలం రాంపూర్‌లో విషాదం



హత్యకు గురైన బాలమ్మ, వివేక్ మృతదేహాలు



బాలమ్మ (ఫైల్)



నిందితుడు శ్రీనివాస్

హుజూరాబాద్ రూరల్/ నస్పూర్: మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలంలోని సీసీసీలో ఆదివారం ఉదయం కట్టుకున్న భార్య, కన్న కుమారుడిని కత్తితో గొంతుకోసి హత్య చేసిన సంఘటన పలువురిని దిగ్భ్రాంతికి గురిచేసింది. భార్యపై అనుమానం, కుటుంబ కలహాలతో సంపంగి శ్రీనివాస్ తన భార్య బాలమ్మ (19), వివేక్ (5నెలలు)లను కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. సీసీసీలోని విద్యానగర్‌లో బండలు కొడుతూ జీవిస్తున్న (ఒడ్డెరులు) ఆలకుంట పీరక్క మొదటి కుమార్తె బాలమ్మకు ఏడాదిక్రితంమహబూబాబాద్ జిల్లా గూడూరుకు చెందిన సంపంగి శ్రీనివాస్‌తో వివాహం చేశారు. శ్రీనివాస్ కుటుంబంతో ఉపాధి నిమిత్తం హుజూరాబాద్ సమీపంలోని రాంపూర్‌కు వలస వచ్చాడు. భార్యపై అనుమానం పెంచుకున్న శ్రీనివాస్ నిత్యం మద్యం సేవించి ఇంట్లో తరచూ గొడవ పడుతుండేవాడు. గర్భిణిగా ఉన్న బాలమ్మను ఆమె తల్లి ఆరునెలల క్రితం ప్రసవం కోసం పుట్టింటికి తీసుకువచ్చింది. పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించినా శ్రీనివాస్‌లో మార్పురాలేదు. గుండెసంబంధిత వ్యాధితో జన్మించిన కుమారుడు వివేక్‌కు బాలమ్మ కూలీ పనులకు వెళ్లి ఆపరేషన్ చేయించింది. జులాయిగా తిరుగుతున్న శ్రీనివాస్ హుజూరాబాద్‌లో ఒక దొంగతనం కేసులో జైలుకు వెళ్లడంతో బాలమ్మ తల్లి విడిపించుకు వచ్చింది. క్రిస్మస్ పండుగకు సీసీసీకి వెళ్లిన శ్రీనివాస్ భార్యతో కలిసి అక్కడే ఏదైనా పని చూసుకుని ఉంటానని చెప్పాడు. రెండు రోజులుగా భార్యపై అనుమానంతో గొడవ పెట్టుకున్నాడు. ఆదివారం ఉదయం జరిగిన గొడవలో భార్య, కుమారుడిని కత్తితో గొంతు కోయడంతో వారు అక్కడికక్కడే మృతిచెందారు. సంఘటన స్థలాన్ని మంచిర్యాల డీసీపీ వేణుగోపాల్ రావు, సీసీసీ, నస్పూర్ సీఐ ప్రమోద్‌రావు, ఎస్సై ఉమాసాగర్ సందర్శించి వివరాలు సేకరించారు. నిందితుడు శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయమై హుజూరాబాద్ పోలీసులు రాంపూర్‌లో విచారించారు.

మూలగుట్టపై అస్థిపంజరం

- మూడేళ్ల క్రితం విద్యార్థి ఆత్మహత్య
- సర్టిఫికెట్ల ఆధారంగా గుర్తింపు



అస్థిపంజరాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

గంగాధర (చొప్పదండి) : మండలం లోని కొండన్నపల్లి గ్రామశివారులో ఉన్న మాలగుట్టపై ఆదివారం అస్థిపంజరం లభ్యమైంది. అక్కడ లభించిన సర్టిఫికెట్ల ఆధారంగా ఓ విద్యార్థి మూడేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. వారి వివరాల ప్రకారం... జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేట గ్రామానికి చెందిన మారెపు స్వామిదాసు (26) బెంగళూరులో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ చేస్తున్నాడు. మూడేళ్ల క్రితం అదృశ్యమయ్యాడు. ఆదివారం గొర్రెల కాపరులకు మాలగుట్టపైన ఉన్న ఓ సొరంగం సమీపంలో అస్థిపంజరం కనిపించగా సర్పంచ్‌కు సమాచారం అందించారు. సర్పంచ్ అంజలి, పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. అస్థిపంజరం పక్కనే ఉన్న బ్యాగును పరిశీలించగా అందులో మృతుడి చదువుకు సంబంధించిన ధ్రువపత్రాలు, అసెంబ్లీ ఎలక్షన్‌కు సంబంధించిన బ్యాలెట్ పేపర్ ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

31.0°/12.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

బుల్లితెర

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే


W టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్



మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్ట్రే
రా.09.00 ద రివెనెంట్



హెచ్‌బీవో
ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి 7 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	02	750
నందీశ్వర సాధారణ	ఖాళీలేవు	350
రాజేశ్వరపురం ఏసీ	ఖాళీలేవు	750
రాజేశ్వరపురం సాధారాణ	ఖాళీలేవు	350
లక్ష్మీగణపతి	14	250
పార్వతీపురం స్పెషల్	ఖాళీలేవు	500
పార్వతీపురంసాధారణ	ఖాళీలేవు	200
శివపురం	17	150
శంకరపురం	20	50

లడ్డూప్రసాదం, పులిహోర, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.

– వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	120	బోన్‌లెస్	:	350
చికెన్	:	150	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	140			- కరీంనగర్



Padi-Panta

వాతావరణంపైనే..

నువ్వు పంట దిగుబడులు

జగిత్యాల అగ్రికల్చర్: నువ్వు పంటను వేసవి పంటగా జనవరి 15నుంచి ఫిబ్రవరి 15వ రకు విత్తుకుంటారు. సాగు పూర్తిగా వాతావరణంపై ఆధార పడి ఉంటుంది. ఈ నేపథ్యంలో నువ్వు పంటకు, వాతావరణానికి గల సంబంధాన్ని పొలాస వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ శోభారాణి వివరించారు.

పొడి వాతావరణం నువ్వులు పండించడానికి అనుకూలం. కొమ్మల పెరుగుదల, పూతపై చలి ప్రభావం చూపుతుంది.

కొంతమంది రైతులు తెలియక సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నువ్వులను వేసినట్లేయితే పూతదశలో చలి ప్రభావానికి గురవుతుంది. నవంబర్, డిసెంబర్ నెలల్లో విత్తితే తొలి శాఖీయదశలో చలి వలన మొక్కలు గిడసబారి పెరుగుదల ఆగిపోతుంది. 23 నుంచి 37 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు పూతకు అనుకూలం. ఇందులో 24 నుంచి 27 డిగ్రీల ఉష్ణోగ్రత పూతకు మరింత అనుకూలంగా ఉంటుంది. పగటి ఉష్ణోగ్రతలు 23 డిగ్రీలు, అంతకు తక్కువ, రాత్రి ఉష్ణోగ్రతలు18 డిగ్రీలు, అంతకు తక్కువ ఉంటే కాండం పెరుగుదల పూర్తిగా తగ్గిపోతుంది. తొలి శాఖీయదశలో చలి ప్రభావంతో కణుపుల సంఖ్య తగ్గిపోతుంది. శాఖీయ పెరుగుదల ఆలస్యమై పూత రావడానికి సమయం పడుతుంది. అందువల్ల పంట యొక్క కాలపరిమితి పెరుగుతుంది. కానీ దిగుబడి పెరగదు. 12 డిగ్రీల వద్ద మొలకశాతం బాగా తగ్గిపోతుంది.

15డిగ్రీల కన్నా తక్కువ ఉష్ణోగ్రతల వద్ద పురుష వ్యంధ్యత్వం వల్ల పుప్పొడి క్షీణించి ఫలదీకరణం దెబ్బతిని కాయ ఏర్పడదు. నువ్వులలో పువ్వులు ఉదయం 6.30 నుంచి 7గంటల మధ్య విచ్చుకోవడం మొదలవుతుంది. కీలాగ్రం యొక్క గ్రాహ్యక శక్తి పువ్వు విచ్చుకునే ఒకరోజు ముందుగానే మొదలై రెండురోజుల వరకు ఉంటుంది. కేసరాలు ఉదయం 6.30 నుంచి 7 గంటల మధ్య విచ్చుకోవడం మొదలవగా పుప్పొడి క్రియాశీలత 3 గంటలు మాత్రమే ఉంటుంది. ఉష్ణోగ్రతలు 24 నుంచి 27డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు పుప్పొడి క్రియాశీలతకు అనుకూలంగా ఉంటుంది. 23 డిగ్రీలు, అంతకన్నా తక్కువ ఉష్ణోగ్రతల దగ్గర పుప్పొడి క్రియాశీలత తగ్గుతూ వస్తుంది. అందువలన ఫలదీకరణం జరగడం, కాయ ఏర్పడటం, గింజల సంఖ్య, బరువు తగ్గిపోతుంది. నువ్వులలో ఉదయం



నువ్వు పంట



శోభారాణి

7–8 గంటల వరకు 40– 45 శాతం, 8–9 గంటల వరకు 30–35 శాతం, 9–10 గంటల వరకు 15–20 శాతం ఫలదీకరణం జరుగుతుంది. దీన్నిబట్టి ఉదయం 7–8 గంటల వరకు ఉండే అల్ప ఉష్ణోగ్రత ప్రభావం పంటపై చాల ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా విత్తిన 30–35 రోజుల మధ్య పూత మొదలై, 60–65 రోజుల వరకు కొనసాగుతుంది. ఈ మధ్య కాలంలో వచ్చె పూత అల్ప ఉష్ణోగ్రతలకు గురైతే దిగుబడి తగ్గే అవకాశం ఎంతైనా ఉంటుంది. సాధారణంగా తెలంగాణ జిల్లాల్లో డిసెంబర్ నెలలో ఫలదీకరణం సమయంలో ఉదయం ఉష్ణోగ్రతలు 23 డిగ్రీల కన్నా తక్కువ నమోదవుతున్నాయి. దీని కారణంగా పుప్పొడి క్రియాశీలత తగ్గిపోయి దిగుబడి 30–70 శాతం వరకు తగ్గుతుంది.

ఫిబ్రవరి 15 నుంచి విత్తుకునే పంటలో పూత అధిక ఉష్ణోగ్రతలకు గురయ్యే అవకాశముంటుంది. 37 డిగ్రీల కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు పూత, ఫలదీకరణానికి అనుకూలం కాదు. ఎక్కువ ఉష్ణోగ్రతల వద్ద పుప్పొడి క్షీణిస్తుంది. ఫలదీకరణం జరుగక వల్ల మొక్కలో కాయలు, గింజలు ఏర్పడవు. అందువల్ల మొక్కలో ఉన్న నిల్వ పదార్థాలు కాత, గింజలు ఏర్పడటానికి ఉపయోగపడక, కొమ్మలు మాత్రమే ఎక్కువగా పెరగడం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో కొమ్మలు, ఆకులు ఎక్కువగా కనిపిస్తాయి. పువ్వులు, కాయలు ఉండవు. పూతదశలో బెట్ట ఉన్నట్లెయితే పుప్పొడి క్రియాశీలత, ఫలదీకరణం దెబ్బతిని కాయలో గింజల సంఖ్య తగ్గుతుంది. కాత సమయంలో బెట్ట మూలంగా కాయ పరిమాణం, గింజల బరువు తగ్గుతుంది. గింజ నిండుకునే దశలో బెట్ట వలన తాలుగింజలు ఏర్పడతాయి. పూత, కాత దశల్లో అధిక వర్షాలు పడితే మొక్కలు ఏపుగా పెరిగి పువ్వులు, కాయలు తగ్గడమే కాకుండా, చీడ పీడల ఉధృతి పెరుగుతుంది.

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

పాత పెన్షన్ విధానం ఇస్తేనే మనుగడ

సీఎల్పీ ఉపనేత జీవన్ రెడ్డి

జగిత్యాల జోన్: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తేనే ప్రభుత్వానికి మనుగడ సాధ్యమని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి అన్నారు. జనవరి 7న గజ్వేల్‌లో నిర్వహించే అయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను జీవన్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014లో ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఉద్యోగి హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆ మేరకు నిర్ణయం తీసుకోవాలని కోరారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, దాన్ని నిర్వీర్యం చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. కార్యక్రమంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సంఘం నాయకులు గంగాధరి మహేశ్, సర్వ సతీశ్, గొల్లపెల్లి మహేశ్, మ్యాన పవన్, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సీపీఎస్ ఉద్యోగుల ధర్మ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జీవన్‌రెడ్డి

రైతుబంధు సీఎం

- 24గంటల విద్యుత్ సౌకర్యం
- సకాలంలో కోటి ఎకరాలకు సాగునీరు
- కులవృత్తులకు మరింత చేయూత
- 97వేల ఉద్యోగాలు భర్తీ
- ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి




మాట్లాడుతున్న ఈద శంకర్‌రెడ్డి

సుల్తానాబాద్(పెద్దపల్లి): దేశంలోనే రైతుల సంక్షేమం కోసం తపించే వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి రైతులకు ఎకరానికి రూ. 4వేల పెట్టుబడులకై అందివ్వనున్నట్లు పేర్కొన్నారు. మంత్రులు ఈటల రాజేం దర్, జోగు రామన్న, స్పీకర్ మధుసూదనాచారితో సబ్ కమిటీ వేసి బీసీలకు 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తోం దన్నారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా 37వేల ఉద్యోగాలు భర్తీ చేయగా, ఔట్‌సోర్సింగ్ ద్వారా 60వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వివ రించారు. టీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య దర్శి నారాయ ణ, నాయకులు గడ్డం సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.


పత్రిక ప్రకటన
నగరపాలక సంస్థ, కరీంనగర్

నగరపాలక సంస్థ యందు రిజిస్ట్రేషన్ చేసుకున్న కాంట్రాక్టర్లకు (గుత్తేదారులు) తెలియజేయునది ఏమనగా జి.ఓ. ఎం.ఎస్. 91, తేది: 25-03-2017 ద్వారా అత్యవసర పనులు అంచనా విలువ కంటే 5.00% శాతము తక్కువకు నామినేషన్ పద్ధతిపై పనులు చేయుటకు రోస్టర్ నిమిత్తము ఆసక్తి గల కాంట్రాక్టర్ల నుండి అంగీకార పత్రము కార్యాలయము పని వేళలలో తేది: 04-01-2018 సా॥ 5.00 లోపు సమర్పించవలసినదిగా కోరడమైనది.

సం/-, కమిషనర్,
నగరపాలక సంస్థ, కరీంనగర్



పల్లె ప్రగతి పథకం కింద ప్రభుత్వం కొన్ని ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మండలాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలోనే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎక్కువ నిరక్షరాస్యత, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ప్రసవాల శాతం.. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు, పౌష్టికాహారం సరిగా అందని ప్రాంతాలను గుర్తించి ఈ పథకం కింద ఎంపిక చేశారు.



పట్టాలెక్కని పల్లె ప్రగతి

నిధులున్నా ఖర్చుచేయని వైనం.. మూడేళ్లుగా ప్రచారానికే పరిమితం

జనగామ నుంచి ఇల్లందుల వెంకటేశ్వర్లు:

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ –టీఆర్ఐజీపీ) పట్టాలెక్కడం లేదు. పథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

ఉపాధి కల్పనే ప్రధానాంశం..

పల్లె ప్రగతి కింద గుర్తించిన గ్రామాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. గ్రామీణ ఉత్పత్తి రంగాలను అభివృద్ధి చేస్తూనే ప్రజల ఆసక్తిని బట్టి ఉపాధి కల్పించాలి. గేదెలు, గొర్రెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేసుకునే కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాల్సి ఉంది. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ప్రత్యేక అంశం.

కేటాయింపులు ఉన్నా..


రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సంయుక్తంగా తెలంగాణ పల్లె ప్రగతి పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రపంచ బ్యాంకు రూ.450 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.203 కోట్లతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికవృద్ధి రేటును పెంచడం కోసం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

కొనసాగింది ఆరు నెలలే..

హైదరాబాద్ మినహా నాటి తొమ్మిది ఉమ్మడి జిల్లాలోని 150 అత్యంత వెనుకబడిన మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2015, ఆగస్టులో మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రారంభించారు. ఆరు నెలలపాటు పల్లె ప్రగతి కార్యక్రమాలు కొనసాగాయి. ఉన్నట్టుండి ఈ కార్యక్రమాల అమలును నిలుపుదల చేశారు.

లక్ష్యం పెద్దదే.. అయినా..


రూ.653 కోట్ల వ్యయంతో 150 మండలాల్లోని సుమారు 75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చేపట్టిన ఈ పథకం అర్థంతరంగానే ఆగిపోయింది. పల్లె ప్రగతితో తమ జీవితాలు మారిపోతాయని భావించిన వెనుక బడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు.



ఆయా జిల్లాలు (ఎంపికైన మండలాలు): వరుసగా.. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్

ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటుగా పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం స్థానికంగానే కల్పిస్తారు.

ఈ పథకంలో మంచి అంశాలను చేర్చినా అమలులో జాప్యం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నా ఏ కారణాల వల్ల నిలిపివేశారో తెలియడం లేదు. ఈ పథకంపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



లైన్ క్లియర్

ఢిల్లీ టూ చెన్నై.. చురుగ్గా సాగుతున్న రైల్వే మూడో లైన్ పనులు

పెద్దపల్లి నుంచి ఆది వెంకట రమణారావు:

ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని అనుసంధానం చేసే కీలకమైన రైల్వే మూడో ట్రాక్ కొత్త సంవత్సరంలో మొదలు కానుంది. ఢిల్లీ టూ చెన్నై గ్రాండ్ ట్రంక్‌లైన్‌లో రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తున్న మూడో లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గూడ్స్ రైళ్లతో ఆదాయం మరింత పెంచుకోవడం, ప్యాసింజర్ రైళ్లు మరిన్ని నడిపించడం, సమయం ఆదా చేయడానికి ఈ మూడో లైన్ దోహదం చేయనుంది. ఇందుకోసం ఉత్తర తెలంగాణలోని వరంగల్ అర్బన్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సాగుతున్న పనులు చివరి దశకు చేరుకొన్నాయి.


రామగుండంలో చురుగ్గా సాగుతున్న మూడో లైన్ పనులు

కాజీపేట టూ బల్లార్షా

ఎన్నో ఏళ్లుగా ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రం వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు 202 కిలోమీటర్ల మేర రైల్వే మూడో లైన్‌ను నిర్మించేందుకు అనుమతినిచ్చింది. రూ.2063.03 కోట్ల అంచనా వ్యయంతో 2010 జనవరిలో పనులు మొదలయ్యాయి. పలు సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఎగువ, దిగువతో కూడిన రెండు లైన్లు మాత్రమే ఉండడంతో రద్దీ అధికమై, రైల్వేశాఖకు నష్టం వాటిల్లుతోంది. దీనితో దక్షిణమధ్య రైల్వేశాఖ కాజిపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు కొత్తగా మూడో రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టింది. ఈ పనులు మొత్తం పూర్తయ్యేనాటికి రూ.2,403.22 కోట్లు ఖర్చు కావచ్చన్నది రైల్వే శాఖ అంచనా.

ఈ రూట్లో రద్దీ అధికం..

ఉత్తర, దక్షిణ భారత దేశాలను కలిపే కాజిపేట టూ బల్లార్షా రైల్వే లైను అత్యంత రద్దీగా ఉంటుంది. చెన్నై టూ ఢిల్లీ వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈ మార్గంలోని ఘట్ చందూర్, మానిక్‌ఘడ్, కాగజ్‌నగర్, రేచిన్‌రోడ్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, రాఘవాపూర్, పెద్దపల్లి, జమ్మికుంట లో గూడ్స్ రైళ్లు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. సిమెంట్, బొగ్గు, ఎఫ్‌సీఐ సరుకులను రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా ఒక్కో స్టేషన్‌లో ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల నుంచి రూ.1500 కోట్ల ఆదాయం రైల్వేకు వస్తోంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం ట్రాక్‌పై 100 రైళ్లు నడవాల్సి ఉంటే, 180 రైళ్లు నడుస్తున్నాయి.

“ కాజీపేట–మందమర్రి–బల్లార్షా లైనులో సింగరేణి బొగ్గు గనులు అధికంగా ఉన్నాయి. మూడో రైల్వే ట్రాక్ పూర్తయితే బొగ్గు రవాణా ఊపందుకోవడంతో పాటు, రైల్వే ఆదాయం గణనీయంగా పెరగనుంది.

“ మూడో రైల్వే లైను పనులను విభజించి చేపడుతున్నారు. దీన్నే చెన్నై – న్యూఢిల్లీ నుంచి గ్రాండ్ ట్రంక్ రూట్‌గా పేర్కొంటారు. ఈ లైన్ కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, కరీంనగర్ జిల్లాల పరిధిలో 29.35 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.160 కోట్లు కేటాయించడంతో పనులు త్వరగా సాగుతున్నాయి. పనులు తుది దశకు రావడంతో జనవరి నెలలో రైల్వే మూడో ట్రాక్ నుంచి రైళ్లు నడిపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సేఫ్టీ అధికారుల బృందం పర్యటించి ట్రాక్ స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా ప్రారంభోత్సవానికి తేదీ ఖరారు చేస్తామని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.



పెద్దపల్లిలో మహిళల సంబురాలు



పెద్దపల్లిలో చిన్నారుల వేడుక



పెద్దపల్లిలో రంగులు అమ్ముతున్న మహిళ



పెద్దపల్లిలో కేక్ తీసుకొస్తున్న యువతి



పెద్దపల్లిలో రంగుల అద్దకం కొంటూ..



సిరిసిల్లలో రుమాల్ రోటీ తయారీ..



కరీంనగర్‌లోని ఎస్వీజేసీ కళాశాలలో..



కరీంనగర్ ట్రినిటీ కళాశాలలో...

కొత్త
సరికొత్త ఆ
2017కు వీడ్కో
పాత జ్ఞాపకాలు నె
నవ వసంతానికి సా
విష్‌యూ ఏ హ్యాపీ న

ఉమ్మడి జిల్లాలో నూతన సంవత్సర
ఎన్నో తీపిజ్ఞాపకాలను మిగిల్చుతూ..
సంవత్సరానికి ప్రజలు ఘన వీడ్కోలు
లతో నూతన సంవత్సరానికి గ్రాండ్
తరువాత రోడ్లపైకి వచ్చిన యువత
'హ్యాపీన్యూఇయర్' అంటూ చిందేశా
కలర్‌ఫుల్‌గా ఉండాలని కోరుకుంటూ
న్నారు. చిన్నా, పెద్ద ఇండ్ల వద్ద
శుభాకాంక్షలు

న్యూ ఇ
జో

2017కు ఘన వీడ్కోలు •
చిందేసిన యువత •

శలు..
శయాలతో..
లు పలుకుతూ..
నురు వేసుకుంటూ..
్వగతం పలుకుతూ..
్యా ఇయర్.. 2018..!!

వేడుకల జోష్ అంబరాన్ని అంటింది. కాలంతో పాటు కరిగిపోయిన 2017 చెప్పారు. సరికొత్త ఆశలు.. ఆశయా గా స్వాగతం పలికారు. అర్ధరాత్రి12 కేక్‌కట్ చేసి, బాణసంచా కాలుస్తూ.. ు. కొంగొత్త సంవత్సరం ప్రతిఒక్కరికీ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకు కేక్ కట్‌చేసి నూతన సంవత్సర తెలుపుకున్నారు.

...ఇయర్ జోష్

2018కి గ్రాండ్ వెల్‌కమ్
జోరుగా వ్యాపారాలు


జగిత్యాలలో ఓ బేకరీలో సందడి


పెద్దపల్లిలో చిందేస్తున్న యువకులు


సిరిసిల్లలో చికెన్ సెంటర్‌లో రద్దీ


సిరిసిల్లలో ఓ వైన్స్ ముందు మందుబాబులు


జగిత్యాలలో కేక్ కట్ చేస్తున్న ఎస్పీ అనంతశర్మ


పెద్దపల్లిలో న్యూ ఇయర్ వేడుకల్లో యువతులు


చిన్నారుల చిందు..


కరీంనగర్ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సంబురాలు..



కరీంనగర్ అల్ఫోర్స్ కళాశాలలో...

జగిత్యాల | సోమవారం | జనవరి | 1 | 2018
సాక్షి





వైభవంగా 'శాత్తుమోౖె'

ఇల్లందకుంట(హుజూరాబాద్): అపరభద్రాద్రి ఇల్లందకుంట శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో శ్రీమాన్ నమ్మాళ్వార్ పరమపదం సూత్తాంది శాత్తుమోౖె ఉత్సవం వైభవంగా జరిగింది. అర్చకులు శేషాం రామచార్యులు, వంశీధరాచార్యులు వేద మంత్రోచ్చారణాల మధ్య స్వామివారి పల్లకీలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.





ఎములాడలో భక్తుల రద్దీ

వేములవాడ: సమ్మక్క జాతర భక్తులు, వరుస సెలవుల నేపథ్యంలో ఆదివారం ఎములాడ రాజన్న దర్శనం కోసం 20 వేల మంది భక్తులు తరలివచ్చారు. భక్తుల ద్వారా స్వామి వారికి రూ.14 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. రద్దీ పెరిగిపోవడంతో అధికారులు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు. ధర్మగుండంలో నీటి కొరత కారణంగా భక్తులు ఇబ్బందులు పడ్డారు. వాహనాల రద్దీతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఫేస్‌బుక్ మిత్రుల ఔదార్యం..

అసలే పేద కుటుంబం. ముగ్గురు పిల్లలు పుట్టాక నడిసంద్రంలో వదిలేసిన భర్త. కన్న పిల్లలే జీవితంగా భావించిన ఆ మహిళ శిథిలావస్థకు చేరిన ఇంట్లో బిక్కు బిక్కున నివసిస్తోంది. కూలీనాలీ చేసుకుంటూ తన బిడ్డల కడుపునింపుతోంది. విషయం తెలిసిన ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ ఆ మహిళ కుటుంబానికి అండగా నిలిచారు. ఆ కుటుంబానికి నీడ కల్పించారు.

- నిరుపేద కుటుంబానికి నీడ
- రూ. 1.5 లక్షలతో ఇంటి నిర్మాణం



సరిత అద్దెకుంటున్న పాత ఇల్లు



ఫేస్‌బుక్ మిత్రుల సాయంతో నిర్మించిన ఇల్లు

ధర్మపురి: గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లెకు చెందిన సిర్ర సరిత తండ్రి చిన్నతనంలో మృతిచెందాడు. 14 ఏళ్ల క్రితం మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కూతుళ్లు, కుమారుడు జన్మించారు. కుమారుడి మతిస్థిమితం సరిగా ఉండదు. ఐదేళ్ల క్రితం సరిత భర్త తనను వదిలేసి వేరే యువతిని వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి సరిత తన తల్లిగారి ఊరిలో శిథిలావస్థలో ఉన్న ఇంట్లో ఉంటూ ముగ్గురు పిల్లలతో కాలం వెల్లదీస్తోంది.

అండగా నిలిచిన ఫేస్‌బుక్ మిత్రులు

సామాజిక సేవకుడు రేణికుంట రమేశ్ తన ఫేస్‌బుక్ మిత్రుల ద్వారా సరిత దీన పరిస్థితిని తెలుసుకున్నాడు. ఆమెకు ఇంటిని నిర్మించి ఇవ్వాలని మిగితా ఫ్రెండ్స్‌కు డిసెంబర్3న ఫేస్‌బుక్‌లో పోస్టు చేశాడు. అందులో సరిత బ్యాంకుఖాతాను పొందుపరిచాడు. వివిధ దేశాల్లో ఫేస్‌బుక్ మిత్రులు, జగిత్యాలకు చెందిన సత్య సాయి అభయహస్తం సభ్యులు స్పందించి రూ. 1.5 లక్షలతో ఇంటిని నిర్మించారు. ప్రస్తుతం నిర్మాణ పనులు చివరిదశకు చేరుకున్నాయి. వారం పదిరోజుల్లో ముఖ్య అతిథితో గృహప్రవేశం చేయిస్తామని రమేశ్ తెలిపాడు.

అప్పుల పాలవుతున్న తెలంగాణ

- మూడున్నరేళ్లలో రూ. 70వేల కోట్ల అప్పు చేసిన సీఎం
- ప్రజలపై భారం మోపేందుకే అప్పులు
- సీపీఎం రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి నాగయ్య



మాట్లాడుతున్న నాగయ్య

జమ్మికుంట(హుజూరాబాద్): టీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి నాగయ్య విమర్శించారు. పట్టణంలోని వినాయక గార్డెన్‌లో ఆదివారం జిల్లా సీపీఏం మహాసభల ముగింపు సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగయ్య మాట్లాడారు. ప్రజలపై భారం మోపేందుకు అప్పులు చేస్తున్నాడని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.గొర్రెలు, బర్రెలు, చేపలతో బంగారు తెలంగాణ సాధ్యంకాదన్నారు. ఇంటికో ఉద్యోగమని ఇప్పటి వరకు కనీసం 11 వేల ఉద్యోగాలు భర్తీ చేయలేకపోయారని ఆరోపించారు.ప్రజావ్యతిరేక ప్రభుత్వాల భరతం పట్టేందుకే ప్రజాస్వామిక ఫంట్ ఏర్పాటు కాబోతుందన్నారు. అందుకు సీపీఎం నడుం బిగించిందన్నారు. ఈ నెల 25న ప్రజాఫ్రంట్ ఏర్పాటు అవుతుందని తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముకుందరెడ్డి, వర్ణ వెంకట్‌రెడ్డి, మర్రి వెంకటస్వామి, మిల్కూరి వాసుదేవరెడ్డి, శంకర్, శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం

- వృద్ధుడు సజీవ దహనం



పోతలింగం (ఫైల్)

కోరుట్లరూరల్: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో శనివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధమైంది. ఈ ప్రమాదం లో నూతిపెల్లి పోతలింగం(85) సజీవదహనం అయ్యాడు. పోతలింగంకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు. వారందరికి పెళ్లిళ్లై.. ఎవరికి వారుంటున్నారు. పోతలింగ భార్య చనిపోవడంతో ఒంటరిగా గుడిసెలో ఉంటున్నాడు.రాత్రి దీపం పెట్టుకుని నిద్రించే సమయంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని గుడిసె దగ్ధమైంది. అర్ధరాత్రి కావడంతో ఎవరూ గమనించలేదు. తెల్లవారి చూసేసరికి గుడిసె కాలిపోయి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా పోతలింగం సజీవదహనం అయ్యాడు. పోలీసులు అక్కడకు చేరుకుని వివరా లు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

గంగాధర ఎస్సైపై డీజీపీకి ఫిర్యాదు

కరీంనగర్ క్రైం: గంగాధర ఎస్సై స్వరూప్‌రాజ్ తమపై అకారణంగా కేసు నమోదు చేసి అరెస్టు చేశాడని ఆరోపిస్తూ.. గంగాధర మండలంలోని లక్ష్మిదేవిపల్లి గ్రామానికి చెందిన జంగిలి మహేందర్ ఈనెల 29న డీజీపీకి ఫిర్యాదు చేశాడు. మహేందర్ సోదరి వివాహం సమయంలో డీజే విని యోగం విషయంలో వచ్చిన గొడవను మనుసులో పెట్టుకుని ఎస్సై స్వరూప్‌రాజ్ బ్లూకోట్ కానిస్టేబుల్ ఫిర్యాదుతో కేసు నమోదు చేశాడని ఆరోపించాడు. తమకు ఎలాంటి డీజే లేదని, దీనిపై విచారణ జరిపించాలని డీజీపీకి ఫిర్యాదు చేశాడు.

దేశ సమైక్యత కోసం ఉద్యమించాలి

- కేంద్ర పథకాలతో టీఆర్‌ఎస్ ప్రభుత్వ ప్రచారం
- ట్రిపుల్ తలాక్ బిల్లుతో ముస్లిం మహిళల భవితకు భద్రత
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌కుమార్



బీజేపీ బైక్ ర్యాలీ

కరీంనగర్‌రూరల్: జాతీయ నాయకులు, అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో దేశ సమైక్యత కోసం కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్ మండలం మొగ్ధుంపూర్ నుంచి తాహెర్‌కొండాపూర్ వరకు బీజేపీ ఆద్వర్యంలో నిర్వహించిన ద్విచక్రవాహన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం చెర్లభూత్కూర్‌లో జరిగిన శక్తిసమ్మేళనంలో సంజయ్ మాట్లాడారు. తీవ్రవాదుల చేతుల్లో ఎందరో బీజేపీ నాయకులు ప్రాణాలను కోల్పోయారని అన్నారు. వారి పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. తెలంగాణ ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన టీఆర్‌ఎస్ మైనార్టీ ఓట్లకోసం ఎంఐఎంతో కుమ్మెక్కై నిజాం పాలన సాగిస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో లబ్ధిపొందుతుందని ఆరోపించారు. ఏడాదిలో టీఆర్‌ఎస్ దుష్ట పరిపాలన అంతమవుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమాగా చెప్పారు. హిందూ ధర్మరక్షణ కోసం పోరాడుతున్న బీజేపీని మతతత్వపార్టీగా విమర్శిస్తున్న వారిని తరిమికొట్టాలన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఇన్‌చార్జి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బి.ప్రవీణ్‌రావు, దాసరి రమణారెడ్డి, శేఖర్, నారాయణరెడ్డి, నరేశ్, వేణు, మునీందర్, సంజీవ్, రాము, విజయ్, రమేశ్, మనోజ్, శ్రీకాంత్, శంకర్, శ్రావణ్, మల్లారెడ్డి ఉన్నారు.


షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కొడిమ్యాల(చొప్పదండి): మండలంలోని చెప్యాల గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన వడ్లకొండ లచ్చయ్య దంపతులు ఎప్పటిలాగే ఆదివారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్నారు. తెల్లవారుజామున 3.30 గంటలకు షార్ట్‌సర్క్యూట్‌తో నిప్పంటుకుంది. స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలార్పేలోపు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదంలో రూ. 50వేల నగదు, క్వింటాల్ బియ్యం, సామగ్రి కాలిపోయినట్లు బాధితుడు లచ్చయ తెలిపాడు. రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించారు. తహణ సాయం కింద రూ. 8వేలు, 25కిలోల బియ్యం అందించారు.

బావిలో దూకి వివాహిత ఆత్మహత్య

మల్లాపూర్(కోరుట్ల): మండలంలోని వేంపల్లికి చెందిన నూనెశాంత (35) ఆదివారం గొర్రెపల్లి శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. నూనె శ్రీనివాస్– శాంత దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. శాంత మూడు సంవత్సరాలుగా అనారోగ్య సమస్యతో బాధపడుతోంది. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా వ్యాధి నయం కాలేదు. దీంతో మానసికంగా కుంగిపోయి గ్రామశివారులోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. శాంత భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?


గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.




సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



త్రికోణాలు: 28



మన జగిత్యాల
సాక్షి జగిత్యాల
సోమవారం I జనవరి I 1 I 2018

వెండితెర



హలో:
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీఏ: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఎంసీఏ: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీఏ:నటరాజ్ (జగిత్యాల – 221263) 11.00, 2.00, 6.00, 9.00 .

పోలీస్‌బాస్ తనిఖీ

జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల్లో ఆదివారం అర్ధరాత్రి ఎస్పీ అనంత శర్మ తనిఖీ నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో సంబరాలను పరిశీలించారు.

– సాక్షి, ఫొటోగ్రాఫర్



ఇంటర్వ్యూ



శ్రీకాంత్
అంశం : ప్రసవాలు
వైద్యాధికారి, మేడిపల్లి

మేడిపెల్లి(వేములవాడ):

ప్రశ్న: పీహెచ్‌సీలో ప్రసవాలు ఎలా ఉన్నాయి.?

జవాబు: ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు మేడిపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొత్తం 36 ప్రసవాలు జరిగి జిల్లాలోనే మేడిపెల్లి పీహెచ్‌సీ రెండోస్థానంలో ఉంది.

ప్రశ్న: కేసీఆర్ కిట్లు ఇస్తున్నారా?

జవాబు: ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయిన ప్రతిఒక్కరికీ కేసీఆర్ కిట్లు అందిస్తున్నాం. ఇది బాలింతలకు, పుట్టిన పాపకు ఉపయోగపడుతుంది.

ప్రశ్న: పీహెచ్‌సీలో డెలివరీలపై తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

జవాబు: అన్ని గ్రామాల్లో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ఇతర సిబ్బందితో ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీలో చేసుకోవాలని ప్రచారం చేస్తున్నాం వీటితో ఉపయోగాల గురించి వివరిస్తున్నాం. ఎక్కువమంది పీహెచ్‌సీలో పురుడు పోసుకోవడానికి ముందుకు వస్తున్నారు.

ప్రశ్న: ప్రజలకు మీరిచ్చే సలహా?

జవాబు: చాలా మంది డెలివరీకోసం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. రూపాయి ఖర్చు లేకుండా కేసీఆర్ కిట్ అందిస్తున్నాం. ప్రజలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీ చేయించుకోవాలి.

యువకుడికి గాయాలు

బీర్‌పూర్: బైక్ అదుపుతప్పి యువకుడికి గాయాలైన సంఘటన మండలంలోని కొల్వాయి గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. కొల్వాయి బస్టాండ్ సమీపంలో బైక్ అదుపుతప్పి యువకుడు కింద పడిపోయాడు. స్థానికులు చేరుకొని యువకుడి పాకెట్‌లోని ఆధార్‌కార్డ్ ఆధారంగా మంగేళకు చెందిన పెంద్రం మహేందర్‌గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో వారు చేరుకొని చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

‘ఉత్తేజం’కు చేయూత

రాయికల్: అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు ఉత్తేజంలో భాగంగా హోప్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో 50 కేజీల అటుకులు, 10 కిలోల నూనె, 50 కేజీల రవ్వను, కిష్టంపేట సర్పంచ్ తంగెళ్ల రమేశ్ 2500, ఎంపీటీసీ శంకరయ్య 1000లు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శ్యాసుందరచారి, ఉపాధ్యాయులు మల్హాల్‌రావు, తిరుపతి, వెంకటయ్య, రాజేశం పాల్గొన్నారు.

శ్రమదానం

రాయికల్: రామాజీపేట గ్రామంలో జగిత్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా శనివారం గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం మొక్కల ఆవశ్యకత గురించి గ్రామస్తులకు వివరించారు. డ్యాన్స్ మాస్టర్ చిరంజీవి, సర్పంచ్ వాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు రాయికల్‌లో కరెంట్ నిలిపివేత

రాయికల్: మండల కేంద్రంలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రోడ్డు వెడల్పులో భాగంగా కరెంట్ నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.


శాతవాహనవర్సిటీ క్రికెట్ జట్టుకు ఎంపిక

జగిత్యాల జోన్: జిల్లాకేంద్రంలోని ఎస్కేఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎస్.నాగరాజు అనే బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థి శాతవాహన వర్సిటీ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. సౌత్ జోన్ స్థాయి యూనివర్శిటీ క్రికెట్ పోటీలు జనవరి 3 నుంచి 12 వరకు విశాఖపట్టణంలోని ఆంధ్రా యూనివర్శిటీలో నిర్వహిస్తున్నారు. పోటీల్లో శాతవాహన యూనివర్శిటీ క్రికెట్ జట్టు పాల్గొంటుంది. శాతవాహన యూనివర్శిటీ క్రికెట్ జట్టు తరపున జగిత్యాల యువకుడు ఎంపిక కావడంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిషన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.అశోక్, పీడీ డాక్టర్ కె.రవీకుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

More transpiration leads more rainfall



Sura Satyanarayana



TRANSPORTATION
THE CIRCULATORY SYSTEM

1 Mark Questions

1. **Observe the given information and answer the question.**

Student	Heartbeat	Pulse rate
Raju	72	72
Ravi	72	72

What is relationship between heartbeat and pulse rate?

A. Both Raju and Ravi's heartbeat and pulse rate equal.

2. **Write the relation between transpiration in plants and rainfall?**

A. 1) Plants release water in the form of water vapour through transpiration which helps to form clouds.
2) When air currents bring air near to clouds, it becomes fully saturated and come down as rain.
3) So more transpiration leads more rain fall.

3. **The lumen size is bigger in vein when compared with artery. Why?**

A. 1) The lumen size of veins is bigger because transportation of more blood volume without any pressure.
2) Besides, the valves occupy space inside veins.

4. **Artery walls are strong and elastic. Why?**

A. Arteries carry blood from heart to different parts of the body. Heart pumps the blood into arteries with a pressure. To withstand the increase in the pressure, the artery walls are strong and elastic.

5. **Which is the largest artery in the body? Why is it big in size?**

A. 1) The largest artery in the body is Aorta.
2) The aorta is big in size because it has to supply oxygenated blood to all the parts of the body except lungs.

Important 2 Marks Questions:

1. Write the differences between right auricle and left auricle?
2. Cockroach has open circulatory system. Why do we call it as open circulatory system? Mention any two animals that have open circulatory system?
3. After learning about blood circulatory system, what changes would you like to bring in your food habits?
4. What happens if the transpiration doesn't takes place in plants?
5. What questions do you pose to your teacher to understand "Blood clotting"?
6. If you get a chance to meet cardiologist, what questions you ask about the problems related heart?
7. Draw the block diagram of double circuit circulation.
8. After knowing about circulatory system, what precautions would you suggest to your elders about edema?


Important 4 Marks Questions

1. Examine the information given below and then write answer to the questions.

Person	Occupation	Age	B.P Reading	Remarks
Ramulu	Farmer	38	120/80	Normal B.P.
Srilatha	Housewife	62	150/120	High B.P.
Prakash	Business man	42	140/110	High B.P.
Kalpana	Teacher	35	90/70	Low B.P.

i) Is there any relation between age and blood pressure? Explain.
ii) What are the effects of high blood pressure?
iii) What are the effects of low blood pressure?
iv) What represent numerator and denominator in B.P. reading?

2. We know that roots absorb water with minerals from soil. Root hair plays an important role in absorbing water. Explain how plants absorb water through root hair.
3. If the valves in veins of the legs fail to stop the flow of blood, what could be the consequences of this failure?
4. How can you prove that the water transport through the xylem?
5. Draw a block diagram to explain single and double circulation. Write differences between them.
6. Observe the Heart diagram and answer the following questions.



i) Write the parts of A, B, C, D, E, F.
ii) Name the blood vessed that carries deoxygenated blood to chamber A
iii) Name the blood versel that carries oxygenated blood to chamber "B"

Choose the correct answer

1. The term "cardiac" refers to which organ?
1) Heart 2) Vein
3) Lymph 4) Capillary
2. On which side of the human heart is low in oxygen?
1) Left ventricle 2) Right auricle
3) Right ventricle 4) Both 1 and 2
3. Which structures of the heart control the flow of the blood?
1) Arteries 2) Veins
3) Valves 4) Capillaries
4. Which of the following opinions is correct?
1) Ravi said xylem and phloem cells are arranged one upon the other to form a tube like structure
2) John said, xylem and phloem are not separate tube like structures
3) Salma said, xylem and phloem cells connect together to form a tube like structure
4) Hari said, because of its shape xylem and phloem cells said to be tube like structures
5. An Aphid pierces its proboscis into the ___ to get plant juices.
1) Xylem 2) Phloem
3) Cambium 4) Vascular bundle
6. Heart is most important part in transport system. For smooth functioning of heart one should:
1) Take nutritious food
2) Do exercise daily
3) Habituated to smoking 4) 1, 2
7. The membrane that covers the lungs is "Pleura". The two layered membrane that covers the heart is:
1) Pleura 2) Pericardium
3) Cerebro spinal 4) Sclera
8. The word "pulmonary" refers to:
1) Heart 2) Lungs
3) Kidneys 4) Liver
9. The valves that present between right atrium and right ventricle are:
1) Bicuspid valves
2) Tricuspid valves
3) Pulmonary vales
4) Mitral valves
10. The valves that present between left atrium and left ventricle are:
1) Mitral valves
2) Tricuspid valves
3) Pulmonary valves
4) Aortic valves
11. Lower part of the legs of Raju was swollen due to overnight journey in sitting position without moving. This stage is called:
1) Hypoxia 2) Hyperemia
3) Edema 4) Clotting of blood
12. The pulse rate of children over 10 years and adults including senior citizens is:
1) 70 -10 2) 60 -110
3) 80 - 120 4) 90 - 120
13. The pulse rate of well trained adult athletes is:
1) 40 - 60 2) 60 - 100
3) 70 - 130 4) 90 - 120
14. Stethoscope was discovered by:
1) Calvin 2) Laennec
3) William Harvey 4) Landsteiner
15. The largest artery in our body is:
1) Pulmonary artery 2) Cardiac artery
3) Aorta 4) Inferior artery
16. The blood vessels which collect blood from upper parts (head) of the body are:
1) Superior vena cava
2) Inferior vena cava
3) Pulmonary veins 4) Cardiac veins
17. The whole processes of cardiac cycle is approximately completed in:
1) 0.8 sec 2) 0.9 sec
3) 0.10 sec 4) 0.11 sec
18. The liquid portion of the blood with nutrients that flows out of capillaries is:
1) Tissue fluid 2) Serum
3) Plasma 4) Trambin
19. The natural protoplasmic movements seen in amoeba are:
1) Drownian movements
2) Brownian movements
3) Peristaltic movements
4) Ciliated movement
20. The first eucoelomate animals are:
1) Platy helminthes 2) Nematy helminthes
3) Annelids 4) Arthropods
21. Open type of circulatory system is present in:
1) Cockroach 2) Earth warm
3) Humans 4) Frog

KEY

1) 1 2) 4 3) 3 4) 3 5) 2 6) 4
7) 2 8) 2 9) 2 10) 1 11) 3 12) 2
13) 1 14) 2 15) 3 16) 1 17) 1 18) 1
19) 2 20) 3 21) 1

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ





ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
    ఎ) Integrated Watershed Management Programme
    బి) Internal Water Management Programme
    సి) Integrated Water Maintenance Project
    డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
    ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
    సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    ఎ) భూకంప నాభి
    బి) భూకంప అధికేంద్రం
    సి) భూకంప ద్రోణి
    డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
    ఎ) ప్రాథమిక తరంగాలు
    బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
    డి) చర్యాశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
    ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
    డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
    ఎ) హిమ సంపాతాలు
    బి) భూపాతాలు
    సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
    డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) అలూషియన్ ద్వీపాలు
    బి) కాకసమ్ పర్వతాలు
    సి) కురైల్ ద్వీపాలు డి) అక్కైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
    ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
    బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
    సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
    డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
    ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
    సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
    సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
    ఎ) 800 కి.మీ./గం.
    బి) 500 కి.మీ./గం.
    సి) 1000 కి.మీ./గం.
    డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
    ఎ) ఇవా (హవాయి)
    బి) హోనోలులు (హవాయి)
    సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
    ఎ) 2005 బి) 2006
    సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    ఎ) హైదరాబాద్ బి) చెన్నై
    సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
    ఎ) సహాయక చర్యలు చేపట్టడం
    బి) నియంత్రణ
    సి) పునరావాసం కల్పించడం
    డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
    ఎ) కేంద్ర హోం మంత్రి
    బి) కేంద్ర రక్షణ మంత్రి
    సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
    డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) ప్రమాదకరమైన పక్షి
    బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
    డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
    ఎ) 100 బి) 1000
    సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
    ఎ) కత్రినా బి) టిప్
    సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
    ఎ) భూకంపం బి) సునామీ
    సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
    సి) భయంకరమైన ఉరుము
    డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
    ఎ) 100 పైన బి) 200 పైన
    సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
    ఎ) సునామీ బి) భూపాతం
    సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
    ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
    సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) భూసహజ ప్రకంపనలు
    బి) అటవీ నిర్మూలన
    సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
    ఎ) 2000-2010 బి) 1990-2000
    సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
    ఎ) ఎట్నా బి) క్రాకటోవా
    సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
    ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
    సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యదరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
    ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
    సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
    ఎ) ఢాకా బి) కొలంబో
    సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
    ఎ) యూఎన్‌వో
    బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
    సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
    డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
    ఎ) ఉపశమన చర్యలు
    బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
    డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ

సినిమా థియేటర్లలో మౌలిక వసతులు కరువు

- టికెట్ల రేట్లు పెంచిన యజమానులు
- చుక్కలనంటుతున్న తినుబండారాల ధరలు
- పట్టించుకోని అధికారులు

జగిత్యాల రూరల్: జిల్లాలో ఆరు సినిమా థియేటర్లు ఉండగా నాలుగు నడుస్తున్నాయి. అలాగే మెట్‌పల్లిలో 2, కోరుట్లలో 2, రాయికల్‌లో 2, ధర్మపురిలో 1 ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. థియేటర్లలో మౌలిక వసతులు లేక వినోదం కోసం వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. థియేటర్ల యజమానులు బ్లాక్‌లో టికెట్లు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తినుబండారాలపై అదనంగా వసూలు చేస్తున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలల్లో కంపు కొడుతున్నాయి. అధికారులకు ఫిర్యాదు చేస్తామంటే, నీ ఇష్టం వచ్చిన చోట ఫిర్యాదు చేసుకోమని ప్రేక్షకులను బెదిరిస్తున్నారు.



జగిత్యాలలోని ఓ సినిమా థియేటర్

మహిళలకు రక్షణ కరువు

మహిళలకు సినిమా చూస్తున్నప్పుడు రక్షణ కరువైంది. మహిళల కోసం ఏర్పాటు చేసిన మూత్రశాలల వైపు పురుషులు కూడ వెళ్తుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. యజమానులకు పలుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారే కరువయ్యారు.

కొత్త సినిమా వస్తే పండగే...

థియేటర్ల యజమానులకు కొత్త సినిమా వస్తుందంటే పండగే. ఇటీవల పడిన రెండు కొత్త సినిమాలకు యజమానులంతా కుమ్మక్కై ఒక్కో టికెట్ రూ.100 నుంచి రూ.500 చొప్పున బ్లాక్‌లో విక్రయించినా పట్టించుకునేవారు కరువయ్యారు. జగిత్యాలకు చెందిన ఓ న్యాయమూర్తి సినిమా చూసేందుకు వెళ్లి రేటు చూసి యజమానులను నిలదీస్తే మాకు సంబంధం లేదని చేతులు దులుపుకున్నారు.

బ్లాక్‌లో టికెట్లు విక్రయిస్తున్నారు



కొత్తగా సినిమా పడితే బుకింగ్ సెంటర్లలో టికెట్లు అమ్మకుండా సగానికి పైగా ఆన్‌లోన్‌లో లాక్ చేస్తున్నారు. దీంతో ప్రేక్షకులు ఒక్కో టికెట్ రూ.100 నుంచి రూ.500 చొప్పున బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. యజమానులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.

– గొంటి మొగిలి, సోమన్‌పల్లి

అధిక రేట్లు వసూలు చేస్తున్నారు



జేబులో రూ. వెయ్యి ఉంటేనే సినిమా చూసే పరిస్థితి ఉంది. ఏ వస్తువు కొన్నా బజారులో కంటే డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారు. తినుబండారాల్లో నాణ్యత కరువైంది. ఆన్‌లైన్ టికెట్లతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– బుర్ర గంగాధర్, బాలపల్లి

ఫిర్యాదు చేస్తే చర్యలు

జగిత్యాల సినిమా థియేటర్లలో మౌలిక వసతులు లేవని గతంలో ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే జిల్లా ఉన్నతాధికారులకు పంపించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

– రాజమనోహర్‌రెడ్డి, తహసీల్దార్

కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధి

▶మొదటిపేజీ తరువాయి

ముందంజలో ఉందని చెప్పారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా 36 గంటల్లో 800 మరుగుదొడ్లు నిర్మించి రికార్డు సాధించామని, 100 రోజుల్లో 60 వేల మరుగుదొడ్లు నిర్మించిన ఘనత జిల్లాకు సొంతమన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతినెల 700 నుంచి 800 వరకు డెలివరీలు అవుతున్నాయని, 5నుంచి 10 శాతం వరకే సాధారణ ప్రసవాలు అయ్యాయని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి 30 నుంచి 40శాతానికి పెంచేలా కృషి చేశారని తెలిపారు. దీంతో తల్లిబిడ్డ ఆరోగ్యం సంరక్షణ ఉంటాయన్నారు. మల్యాల మండలం రాంపూర్ పంప్‌హౌస్ కోసం 24 గంటల్లోనే భూసేకరణ జరిపామని, హరితహారం కోసం 1,854 ప్రత్యేక దళాలు ఏర్పాటు చేసి ముందంజలో ఉన్నామన్నారు. పదో తరగతి ఫలితాల్లో ఉమ్మడి రాష్ట్రంలో సాధ్యం కాని ఫలితాలు స్వరాష్ట్రంలో కొత్త జిల్లాలో 97.34 సాధించామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ప్రజలు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో సబ్‌కలెక్టర్ ముషారఫ్ ఫారుఖీ, డీఆర్వో శ్యామ్‌ప్రకాశ్, ఆర్డీవో నరేందర్ పాల్గొన్నారు. ఆర్డీవో నరేందర్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. కలెక్టర్ ఆర్డీవోకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఒంటి కాలిపై నిరసన

మెట్‌పల్లి(కోరుట్ల): తమ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయవద్దని, అర్హులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, మూడెకరాల భూమిని కేటాయించాలంటూ మండలం లోని వెంకట్రావ్‌పేటలో గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 31రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు ఒంటిపై నిలబడి నిరసన తెలిపారు.

విద్యావ్యవస్థలో సమూల మార్పు జరగాలి

- ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి
- ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

జగిత్యాల రూరల్ : విద్యావ్యవస్థలో సమూల మార్పు జరగాలని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రలోని తన నివాసంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ముద్రించిన 2018 క్యాలెండర్, తెలంగాణ స్టేట్ మైనార్టీ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు విద్యా విధానంలో సమూల మార్పులు వస్తేనే విద్యా వ్యవస్థను రక్షించవచ్చునని, రాష్ట్ర ఏర్పాటులో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. కేజీ టు పీజీ వరకు ధనిక, పేద తేడా లేకుండా విద్యనందించాలని, పాఠశాల స్థాయి నుంచి విద్య బలోపేతానికి కార్యచరణ రూపోందించాలన్నారు. ఏకీకృత సర్వీస్ అమలుకు నోచుకోవడం లేదని, సుప్రీంకోర్టు ఉత్తర్వులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రపతి ద్వారా వచ్చిన విధాన అంశాన్ని తొలగించే విధంగా చర్యలు చేపట్టకపోవడంతో ఉపాధ్యాయులకు పదోన్నతులు, నియామకాలు అమలు కావడం లేదన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం 23వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని చెప్పారని, అసెంబ్లీలో 12వేలు ఖాళీలు ఉన్నట్లు ప్రకటన చేశారని, ప్రస్తుతం 8వేల పోస్టులే ఖాళీగా ఉన్నాయని చూపుతూ, ఉద్యోగుల కుదింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. విద్యా సంవత్సరం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల పోస్టులను కూడా భర్తీ చేయడం లేదని, దీంతో విద్యార్థులకు చదువు అందడం కష్టతరంగా ఉందన్నారు. ఆంగ్లమాధ్యం ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని పాఠశాల స్థాయి నుంచి ప్రవేశ పెట్టాలని, ప్రస్తుతం గురుకులాల్లో ఆరో తరగతి నుంచి ఆంగ్లం అందుతుందన్నారు. జగిత్యాల జిల్లాలో ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌లో 1700 సీట్లు ఉండగా, కేవలం 700 మంది విద్యార్థులే చేరారని, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్‌లో 1000 సీట్లు ఉంటే, కేవలం 700 మంది విద్యార్థులే చేరరాని చెప్పారు. ప్రభుత్వ పరంగా వసతులు కల్పించిన వినియోగించుకునేందుకు ముందుకు రావడంలేదని, దీనికి బోధన సరిగ్గా జరుగకపోవడమే ప్రధాన కారణమన్నారు. అన్ని ఎస్సీ, బీసీ వెల్ఫేర్లల్లో పౌష్టికాహారం విధానం అమలు చేసి, విద్యా బోధనకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యా హక్కు చట్టం అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు గుడిసె జితేందర్, నరేష్ గౌడ్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎడమల జితేందర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు కృష్ణ, లక్ష్మారెడ్డి, రాజు, చంద్రప్రకాష రెడ్డి, శ్రీధీప్, ప్రశాంత్ కుమార్, నసీమ్ అహ్మద్, అమర్‌నాథ్ రెడ్డి, సత్యరాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

దేవాదాయశాఖ ఆదేశాలు పాటిస్తాం

ధర్మపురి : ఆంగ్ల నూతన సంవత్సరం విషయంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ విడుదల చేసిన ఆదేశాలను పాటిస్తామని ధర్మపురి శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. జనవరి1నుంచి భక్తులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలపడం, పుష్పాలంకరణ చేయడం, పండుగ వాతావరణం సృష్టించడం తగదని డిసెంబర్ 21న వచ్చిన ఆదేశాలు పాటిస్తామని పేర్కొన్నారు. భారతీయ సంప్రదాయాలు వదిలి పాశ్చాత్య సంప్రదాయలకు పట్టం కట్టడం సరికాదని వివరించారు. భక్తులు సమర్పించిన కట్నకానుకలు భగవంతునికి, భక్తుల వసతులకే చెందాలన్నారు. నేడు జరుపుకునే జనవరి 1 వద్దు, ఉగాది పండుగే ముద్దంటూ చైత్రమాసంలో వచ్చే ఉగాది పండగను నూతన సంవత్సరాదిగా భావిస్తూ చక్కగా వేప పచ్చడిని భగవంతునికి నైవేద్యం చేసి మన ప్రసాదంగా భావించడం ఎంతో శ్రేష్ఠమని అన్నారు.

మీ సేవ కేంద్రాలకు అవార్డులు



అవార్డు తీసుకుంటున్న యజమాని గూడ రమేశ్

ఇబ్రహీంపట్నం(కోరుట్ల): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీ వాలెట్ రిజిస్ట్రేషన్‌లో భాగంగా జగిత్యాల జిల్లాలోని మీ సేవ కేంద్రాలు రాష్ట్రస్థాయిలో నిలిచాయి. జగిత్యాల జిల్లా 3వ స్థానంలో నిలవగా, 4 మీ సేవ కేంద్రాలకు అవార్డులు లభించాయి. గొల్లపల్లి మండలం చిల్వకోడూరు మీసేవ యజమాని స్వామిగౌడ్, ఇబ్రహీంపట్నం గూడ రమేశ్, బండలింగాపూర్ రెండ్ల శ్రీనివాస్, మెట్‌పల్లి ముక్క వినాయక్ కు మెమొంటోలు, ఒక్కొక్కరికి రూ. 5వేలు అందించారు. టీఐటీఏ చైర్మన్ సందీప్, జగిత్యాల ఈడీఎం మమత, టీఐటీఏ జగిత్యాల ఇన్‌చార్జి విశ్వక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏఎంటీఏ జిల్లా కార్యవర్గ సమావేశం



మాట్లాడుతున్న రాజు జాదవ్

కోరుట్లరూరల్: జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రాజు జాదవ్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన రాష్ట్ర నాయకులకు, ఎంఎల్‌టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న మరిన్ని సమస్యలను పరిష్కరించాలని అన్నారు. హెల్త్ కార్డులు, వేతనాల పెంపు, పీఆర్‌సీ ఫిట్‌మెంట్‌లో నష్టపోయిన వారికి నోషనల్ ఇంక్రిమెంట్, సాధారణ బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎంటీఏ కార్యదర్శి మహేష్, రవి, బాబు, రాంబాబు, ప్రభాకర్, రాజ్‌కుమార్, రాజేందర్, నరేష్ పాల్గొన్నారు.

మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి



ఎన్నికైన మున్నూర్‌కాపు మండల నూతన కార్యవర్గం

కొడిమ్యాల(చొప్పదండి): మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎదగాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిల్లాల పెద్దన్న, వొడ్నాల రాజశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ మున్నూర్ కాపులను బీసీ డీ నుంచి బీసీ ఏ కు మార్చాలని, సంక్షేమానికి ప్రభుత్వం వెంటనే 50 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఆరె మల్లేశం, అధ్యక్షుడిగా కొప్పుల బుచ్చినర్సయ్య, ఉపాధ్యక్షులుగా పాదం శ్రీనివాస్, సామకూర రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా కాట్నపెల్లి సత్యనారాయణ, కోశాధికారిగా ఆరె నర్సయ్య ఎన్నికయ్యారు.

దుకాణ సముదాయాలకు టెండర్లు

బీర్‌పూర్(జగిత్యాల): మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహోత్సవాలు జనవరి 27నుంచి ఫిబ్రవరి 2వరకు జరగనున్నాయి. జాతరలో వివిధ రకాల దుకాణ సముదాయాలు నిర్వహించుకునేందుకు దేవాదాయశాఖ ద్వారా జనవరి 6 ఉదయం 11.00గంటలకు ఆలయ ఆవరణలో టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఈవో శ్రీనివాస్, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్‌రావు తెలిపారు. కొబ్బరికాయ, బెల్లం, లడ్డు, పులిహోర, గండదీపం నూనె అమ్మకానికి రూ.20వేలు, పట్టెనామాలు, కోరమీసాలు, కొబ్బరి చిప్పలు అమ్మకానికి రూ.10వేలు, తలనీలాలు పోగుచేసుకునేవారు రూ.5వేలు దరావత్తు చెల్లించి టెండర్‌లో పాల్గొనవచ్చని ఈవో పేర్కొన్నారు.

నేటినుంచి కోరుట్లలో నిత్య జనగణమన

- ఒకేసారి 101 జెండాల ఎగురవేత
- ఏర్పాట్లు పూర్తి
- హాజరుకానున్న ప్రముఖులు


నిత్యజనగణమనకు సిద్ధమవుతున్న జెండాలు

కోరుట్ల: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జాతీయభావాన్ని, సేవానిరతిని మరింత ఇనుమడింపజేసే దిశలో కోరుట్ల పట్టణంలో 'నిత్యజనగణమన' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట, మేడిపల్లి మండలం కట్లకుంటలో కొనసాగుతున్న ఈ కార్యక్రమం విజయవంతానికి కోరుట్ల వర్తక సంఘం ఆదివారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

101 జెండాల ఆవిష్కరణ..

కోరుట్ల పట్టణంలోని జాతీయ రహదారిపై గోదాం రోడ్ నుంచి కార్గిల్ చౌరస్తా వరకు ఉన్న మున్సిపల్ సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు 33 మైకులు అమర్చి రోజు ఉదయం 10గంటలకు నిత్యజనగణమనకు ఏర్పాట్లుచేశారు. ఆ తరువాత రోజు నుంచి ఉదయం 9గంటలకు కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా గోదాం రోడ్ నుంచి కార్గిల్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం వెంబడి 101 జెండాలను జిల్లా అధికార యంత్రాంగంతోపాటు పురప్రముఖులు అవిష్కరిస్తారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రభుత్వ, ప్రయివేటు ఉపాధ్యాయులతోపాటు ప్రయివేటు జూనియర్ కళాశాలలు, పట్టణ యువత వారం రోజులుగా కృషి చేస్తున్నాయి.

రికార్డుల దిశలో..

కోరుట్లలో ప్రారంభించనున్న నిత్యజనగణమన రికార్డుగా మారే అవకాశాలు ఉన్న క్రమంలో లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు కోరుట్లకు రానున్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల అధ్యక్షత వహిస్తుండగా.. కలెక్టర్ శరత్, ఎస్పీ అనంతశర్మ రానున్నారు. వీరితోపాటు జిల్లాకు చెందిన అధికారులు, కోరుట్ల మున్సిపల్ పాలకవర్గం పాలుపంచుకుంటుంది. నిత్యం నిత్యజనగణమన ఆలాపన కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కోరుట్ల కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు చిద్రాల అశోక్ తెలిపారు.

'నిత్యజనగణమన' ఇలా..

జాతీయగీతం మైకుల్లో విని నిలిచిపోయి సెల్యూట్ చేసే వారు అప్రమత్తం కావడానికి వ్యవధి ఉంటుంది. రోజు నిత్యజనగణమన ప్రారంభానికి ముందుగా 20 సెకన్ల పాటు మైకుల నుంచి మిలటరీ బ్యాండ్ వాయిద్యం వినిపిస్తుంది. ఆ తరువాత 52 సెకన్ల పాటు జనగణమన గీతం ఆలాపన ఉంటుంది. ఆ వెంటనే జాతీయ గీతాలాపన ముగిసినట్లుగా భారత మాతకీ జై అన్న నినాదాలు మైకుల ద్వారా వస్తాయి.

రైతులే నేరుగా మార్కెటింగ్ చేస్తే లాభాలు

కథలాపూర్(వేములవాడ): రైతులు నేరుగా మార్కెటింగ్ చేస్తే లాభాలు వస్తాయని, జగిత్యాల మండలం లక్ష్మీపూర్ రైతులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి అన్నారు. భూషణరావుపేటలో రైతులకు విత్తనోత్పత్తి, సేంద్రియ ఎరువుల వాడకంపై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు అధికంగా వరి పంటలు సాగుచేస్తు ధాన్యం మొత్తం విక్రయిస్తున్నారని, ఆహార అవసరాల కోసం ప్రైవేట్‌గా బియ్యం కొనుగోలు చేయడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ధాన్యాన్ని రైతులు రైస్‌మిల్లులకు తరలించి బియ్యాన్ని నేరుగా దుకాణాలకు విక్రయిస్తే లాభాలు వస్తాయన్నారు. లక్ష్మీపూర్ రైతులు సొసైటీగా ఏర్పడి అక్కడ లాభాసాటి వ్యవసాయం చేస్తున్న తీరును వివరించారు. రిటైర్డ్ డీడీఏ అశోక్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు మార్కెటింగ్‌పై అవగాహన లేక లాభాలు రాబట్టుకోలేకపోతున్నారన్నారు. రైతులు సంఘంగా ఏర్పడి స్థానికంగా విత్తనాలు తయారుచేసుకోవాలని, పండించిన పంటలను నిల్వచేసి మార్కెట్లో అధిక ధరలు ఉన్నప్పుడే విక్రయించాలని సూచించారు.

సబ్సిడీ గొర్రెలు అమ్మితే కఠిన చర్యలు

- కొనుగోలు చేసే దళారులపై కేసులు
- ఎస్పీ అనంతశర్మ


గొర్రెలను పరిశీలిస్తున్న ఎస్పీ అనంతశర్మ

జగిత్యాలక్రైం: రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కుర్మలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సబ్సిడీపై ఇచ్చిన గొర్రెలను కొనుగోలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్పీ అనంతశర్మ అన్నారు. పెగడపల్లి మండలం కేంద్రంలో 230 సబ్సిడీ గొర్రెలను శనివారం గుంటూర్‌కు తరలిస్తుండగా.. పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ గొర్రెలను కొంతమంది దళారులు కొనుగోలు చేసి రీసైక్లింగ్‌కు పాల్పడుతున్నారని అన్నారు. దీన్ని నివారించేందుకు దళారులపై కేసులు నమోదు చేస్తున్నామని, లబ్ధిదారులు ఎవరూ గొర్రెలను విక్రయించవద్దని చెప్పారు. సబ్సిడీ గొర్రెలను పోషించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన బత్తినాతి రాజు, గంగాధర, రాజరాంపల్లి సంతలో గొర్రెలను కొనుగోలు చేసి గుంటూర్ జిల్లా మాచర్లకు చెందిన నాకుల్‌బాషకు విక్రయించాడని చెప్పారు. వీరిద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అవి సబ్సిడీ గొర్రెలేనని పశువైద్యాధికారి విక్రమ్‌కుమార్ గుర్తించి ఫిర్యాదు చేశారని అన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ ప్రతాప్, ఎస్‌బీ సీఐ రాజశేఖర్ రాజు, ఎస్ఐలు బలిజపల్లి జీవన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షిస్తాం

మల్లాపూర్(కోరుట్ల): ప్రార్థన మందిరంలో మతగ్రంథాలను తగులబెట్టిన దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని ఎస్పీ అనంతశర్మ అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రార్థన మందిరాన్ని ఆదివారం పరిశీలించారు. జిల్లాలో ఇలాంటి ఘటనలను ఉపేక్షించేది లేదన్నారు. దీనిపై అన్నికోణాల్లో విచారిస్తున్నామని అన్నారు. అనుమానితులను గుర్తించామని, వారిని పట్టుకునేందుకు ఇంటిలిజెన్స్ అధికారుల సహకారం తీసుకుంటామని చెప్పారు. జనవరి 3 వరకు జిల్లా వ్యాప్తంగా గస్తీ చేపట్టనున్నట్లు తెలిపారు. అడిషనల్ ఎస్పీ మురళీధర్, డీఎస్పీ మల్లారెడ్డి, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై సతీశ్ ఉన్నారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

- శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి


లక్ష్మణ్‌రావు దంపతులను సన్మానిస్తున్న పాతూరి సుధాకర్‌రెడ్డి

జగిత్యాలజోన్: రాష్ట్రంలో రానున్న రోజుల్లో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు రానున్నాయని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విఫ్ పాతూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. జగిత్యాల మండలంలో చల్‌గల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి లక్ష్మణ్ రావు ఉద్యోగ విరమణ సభ ఆదివారం పద్మనాయక కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో భ్రష్టుపడిపోయిన విద్యా వ్యవస్థ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని చెప్పారు. కేజీ టు పీజీ వరకు నాణ్యమైన, సమాజం హర్షించే విద్యను అందించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఆ మేరకు గురుకుల విద్యా వ్యవస్థను తీసుకువచ్చినట్లు వివరించారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్‌కు త్వరలో మోక్షం కలుగనున్నట్లు చెప్పారు. ఈ మేరకు అడ్వకేట్ జనరల్‌తో ప్రభుత్వం సంప్రదింపులు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో నారాయణ, జెడ్పీటీసీ పెండెం నాగలక్ష్మి, సర్పంచ్‌లు కొలుగూరి జలజ, జున్ను కవిత, ధరూర్ ఎంపీటీసీ శీలం సురేందర్, మార్కెట్ మాజీ చైర్మన్ దామోదర్‌రావు, తపస్ సంఘం నాయకులు అయిల్నేని నరేందర్ రావు, ఆనందరావు, దేవ య్య, మదన్‌మోహన్, అశోక్‌రావు, మహిపాల్‌రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఐదుగురికి 'ఉత్తమ రైతు' పురస్కారాలు


ఉత్తమ రైతు పురస్కారాలు అందుకున్న జిల్లా రైతులు

జగిత్యాలఅగ్రికల్చర్: జిల్లాలోని ఐదుగురు రైతులకు 'ఉత్తమ రైతు' పురస్కారాలు దక్కాయి. బీర్‌పూర్ మండలం తుంగూర్‌కు చెందిన మిట్టపెల్లి రాములు, మ్యాడ జనార్దన్, కోరుట్ల మండలం అయిలాపూర్‌కు చెందిన పిడుగు సందయ్య, మెట్‌పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన రాధారపు భూమేశ్వర్, జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన వెల్మ మాధవరెడ్డి అవార్డులు అందుకున్నారు. వీరిని హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో మంత్రులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఈటల రాజేందర్ ఆదివారం సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయాధికారి డి.రాజేశ్వర్ పాల్గొన్నారు.


అంగరంగవైభవంగా మహాపడిపూజ

రాయికల్(జగిత్యాల): మండల కేంద్రంలోని గుడికోటలో అయ్యప్పసేవా సమితి, గుడికోట అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అదివారం మహాపడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు సత్యంశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచమృతాభిషేకాలు చేశారు. 108 కలశాలతో స్వాములు స్థాపనం చేసి ప్రత్యేక పూజలు నిర్వమించారు. భజనాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది.

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం



కోరుట్ల టౌన్: కోరుట్ల పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్‌లో గోదారంగనాయకుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇంటింటా ధనుర్మాసంలో భాగంగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చి పంచామృతాలతో అభిషేకం చేశారు. గోదారంగనాయకుల కల్యాణం ప్రధానార్చకులు నరసింహాచార్యులు వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగింది. కార్యక్రమంలో యాటం కరుణాకర్, బట్టు సునీల్, బండి మహదేవ్, రాధాకృష్ణ, శంకర్, రాజు, వినోద, మమత, భక్తులు పాల్గొన్నారు.





ధర్మపురి : ధర్మపురిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల గదలు శిథిలావస్థకు చేరాయి. గదులకు తలుపులు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

న్యూస్ బాక్స్

1బీ పత్రాల పంపిణీ



పత్రాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

గొల్లపల్లి: రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ ప్రక్రియ పూర్తి కావడంతో మండలంలోని వెంగళాపూర్ గ్రామంలో రైతులకు 1బీ పత్రాలను సర్పంచ్ అనిత, వీఆర్వో శ్రీలత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు గ్రామంలో శుద్ధీకరణ పూర్తి కావడం సమస్యలు, పరిష్కారం కావడం అనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశ్, లక్ష్మారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం



గొల్లపల్లి: మండలంలోని గోవింద్‌పల్లి పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్యకు పంచాయతీ కార్యలయ ఆవరణలో వీడ్కోలు సన్మానం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో మాట్లాడుతు గోవింద్‌పల్లితో పాటు ఏడు గ్రామాల్లో పదేళ్ల విధులు నిర్వర్తించి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. క్లిష్టమైన సమస్యలు ఉన్న గ్రామాల్లో పనిచేసి సమస్యలు పరిష్కరించి శభాష్ అనిపించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతమ్మ, రాజయ్య, ఎంపీటీసీ భాగ్య, మల్లేశం, జంగిలి సత్యం, సైండ్ల దామోదర్, యశ్వంత్‌రెడ్డి, బద్దం సరోజ, ఎనగందుల పద్మ, అనిత, ముస్కు స్వప్న, రాధ, చౌటపెల్లి తిరుపతి, భూమయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హ్యాపీ న్యూ ఇయర్

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- అర్ధరాత్రి సంబురాలు
- ఇళ్లలో కేక్‌లు కట్‌చేసి సంబరాలు చేసుకున్న ప్రజలు



న్యూ ఇయర్ వేడుకల కోసం అందంగా తయారు చేసిన కేక్

ధర్మపురి/పెగడపల్లి: అనేక అటుపోట్లు.. జయాపజయాలు.. సుఖదుఃఖాలు, ఆనంద పరవశం బంగారు భవితపై కోటి ఆశలతో కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజలు ఆదివారం అర్ధరాత్రి 2017కు వీడ్కోలు పలికి, నూతన సంవత్సరం 2018కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలకు వివిధ డిజైన్లు, రుచుల్లో అందుబాటులోకి వచ్చిన కేకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ వేడుకల్లో పాల్గొన్నారు. యువకులు కేరింతలు కొట్టారు. సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకుని నృత్యాలు చేశారు. అర్ధరాత్రి 12 గంటలకు హ్యా పీ న్యూ ఇయర్ అంటూ సం దడి చేశారు. మిత్రులు, బం ధువులు, కుటుంబ సభ్యులకు కొత్త సవంత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

బేకరీల వద్ద సందడి

న్యూఇయర్ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని బేకరీ వద్ద సందడి నెలకొంది. యువకులు, బాలబాలికలు, యువతులు కేకులు కొనుగోలు చేయడం కనిపించింది. మారుతున్న కాలాను గుణంగా ప్రతి ఒక్కరూ కేక్ కొనేందుకు ఆసక్తి చూపారు. బేకరీల నిర్వాహకులు కూడా విక్రయదారుల అభిరుచికి అనుగుణంగా వివిధ ఆకృతులు, రుచుల్లో కేక్‌లు అందుబాటులో ఉంచారు. ధర్మపురి పట్టణంలోని ఫ్రంటు బేకరీ, బెంగుళూరు బెకరీల్లో ఆర్డర్లపై కూడా కేక్‌లు తయారు చేశారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో బేకరీల వద్ద భారీగా కేక్‌ల అమ్మకాలు జరిగాయి. ఒక్కో మండలంలో సుమారు వంద కిలోల కేక్‌లు అమ్మకాలు జరిగాయని అంచనా.



మటన్, చికెన్ దుకాణాలు కిటకిట

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకడానికి యువతీ, యువకులు విందులు కూడా ఏర్పాటు చేసుకున్నారు. దీంతో మటన్, చికెన్ దుకాణాలు కిటకిటలాడాయి. అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాలు మందు బాబులతో నిండిపోయాయి. కొందరు పాత సంవత్సరంలో ఉన్నటువంటి అలవాట్ల కొత్త సంవత్సరంలో మానడానికి చివరిగా విందులు చేసుకున్నారు.

తండాలో తాగునీటి సమస్య



పనిచేయని బోరు..



వృథాగా ఉన్న చేతిపంపు

ఏడుమోటలపల్లితాండాలో పనిచేయని మంచినీటి పథకం

పెగడపల్లి: మండలంలోని ఏడుమోటలపల్లి తాండాలో ఏర్పాటు చేసిన మంచి నీటి పథకం కొద్ది రోజులుగా పనిచేయడం లేదు. ఇక్కడ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నీటి పథకంతోపాటు చేతిపంపు కూడా చెడిపోయంది. ఇవి రెండూ పనిచేయక పోవడంతో తాగనీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈవిషయమై సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ఉప సర్పంచ్ బక్కనాయక్ తెలిపారు. చెడిపోయిన మంచినీటి పథకానికి, చేతిపంపునను మరమ్మతు చేయించి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తాండావాసులు కోరుతున్నారు.

లోకల్ వాయిస్

ప్రమాదాలు నివారించాలి



ధర్మపురి మండలం నక్కలపేట రూట్‌లో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు ప్రమాదకరంగా మారాయి. మూల మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి. ప్రమాదకర చెట్లు తొలగించాలి. – ధర్మపురి

తూము తెరిపించాలని జీవన్‌రెడ్డికి వినతి



పెగడపల్లి: ఎస్సారెస్పీ డీ83ఏడిస్ట్రిబ్యూటరీ కాలువ తూమును ఎస్సారెస్పీ అధికారులు పూడ్చివేశారని దానిని తిరిగి తెరిపించాలని రైతులు సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డికి ఆదివారం వినతిప్రతం అందజేశారు. తూము పూడ్చివేతతో ఎల్లాపూర్, ల్యాగలమర్రి, దీకొండ, రాజరాంపల్లి, ధర్మారం మండలాలకు చెందిన రైతుల పంట పొలాలకు నీరందక బీళ్లుగా మారాయని పేర్కొన్నారు. ఈ విషయంలో చొరవ చూపి ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి తూము తెరిపించాలని కోరారు.



వెండితెర



హలో:
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీఏ: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఎంసీఏ: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీఏ:నటరాజ్ (జగిత్యాల – 221263) 11.00, 2.00, 6.00, 9.00 .

తాగునీరు కలుషితం



బుగ్గారం: వెల్గొండ అనుబంధ గ్రామం గూండ్లపల్లెకు తాగునీటిని అందించడానికి ఊరికి కొద్దిదూరంలోని బోలి చెరువులో మంచినీటి బావిని తవ్వి దాని నుంచి గ్రామానికి సమీపంలోని ట్యాంకుకు పైపు లైన్ అనుసంధానం చేశారు. గ్రామానికి కొద్దిదూరంలో పైపులైన్ పగిలి నీరంతా లీక వుతుంది. అదేప్రాంతంలో కొంతమంది బహిర్భూమికి వెళ్తుండడంతో నీరంతా కలుషితమై తిరిగి అదే పైపులైన్‌లోకి చేరు తుంది. అధికారులు స్పందించి వెంటనే పగిలిన పైపులైన్‌కు మరమ్మతు చేసి నీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నియామకం

పెగడపల్లి: మండలంలోని ఎస్సీ, ఎస్టీ ఐక్య పోరాట సమితి కమిటీ అద్యక్షుడిగా ఈరెల్లి శంకర్‌ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా నగావత్ తిరుపతినాయక్ ,ఉపాధ్యక్షులుగా భూపెల్లి ఏసురత్నం, ఇరుగురాలఅజయ్‌కు మార్, సహాయ కార్యదర్శులుగా తడగొండ తిరుపతి, చెనల్లసుమన్, ఆర్గనైజర్ కార్యద ర్శిగా ఉప్పులేటి సత్యం, ముఖ్యసల హాదారుడిగా మేరుగు శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా ఆరెల్లి లక్ష్మీరాజం, మరో పది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

పెగడపల్లి ఠాణాలో
సిబ్బంది కొరత

పెగడపల్లి: మండల ఠాణాలో సరిపడు సిబ్బంది లేక వెలెవెల బోతోంది. ఏఎస్సైలు, మహిళా పోలీసులు కరువయ్యారు. ఇక్కడ కొద్ది రోజల క్రితం వరకు ఇద్దరు ఏఎస్సైలు పని చేశారు. వీరిలో ఒకరు సస్పెన్షన్‌కాగా, మరొకరు ఇటీవలన కరీంనగర్ కమిషనరేటుకు బదిలీపై వెళ్లారు. నలుగురు హెడ్ కానిస్టేబుళ్లకు ఇద్దరే ఉన్నారు. మరో రెండు హెడ్ కానిస్టేబుళ్ల పోస్టులు చాలా కాలంగా ఖాళీగా ఉంటున్నాయి. మహిళా కానిస్టేబుళ్ల నియామకం లేక పోవడంతో మహిళా నేరస్తులను స్టేషన్‌కు తీసుకురావడం ఇబ్బందిగా ఉంది. ఠాణాలో ఎస్సై, ఇద్దరు ఏఎస్సైలు 21 మంది కానిస్టేబుళ్లు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు ఉండాల్సింది. 21 మంది కానిస్టేబుళ్లకు 10 మందే ఉన్నారు. 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్న 10 మందికి ఒక్కో విధులు కేటాయించారు. కోర్టు విధులకు ఒకరు, డీఎస్పీ గార్డుకు ఒకరు, ఎస్సై గన్‌మెన్‌గా ఒకరు, ఇద్ద రికి రైటర్ పనులు అప్పగించారు. మిగతా ఆరుగురు కానిస్టేబ ళ్లే శాంతి భద్రతల పరిరక్షణ, బందోబస్తు, నేరస్తులను తీసు కురావడం బాధ్యతలు చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.



పెగడపల్లి ఠాణా

పోస్టులు ఖాళీగా ఉండటంతో అదనపు భారం పడుతుందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసు శాఖ ఉన్నతాధి కారులు స్పందించి శాంతి భద్రతల పరిరక్షణ కోసం సిబ్బందిని నియమించడంతోపాటు, మహిళా పోలీసులను నియమించాల్సిన అవసరముంది.

గొల్లపల్లి పాఠశాలకు భద్రత ఏదీ?

నామాపూర్(పెగడపల్లి): మండలంలోని నామాపూర్ శివారు గ్రామమైన గొల్లపల్లె ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠశాలలో 25 మంది విద్యార్థులు చదువుతున్నారు. రోడ్డును ఆనుకుని ఉన్న ఈ పాఠశాల ముందు నుంచి నిత్యం వాహనాలు వెళ్తుంటాయి. వీటితో విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా రాత్రి పూట అసాంఘిక కార్యకలాపాలకు పాఠశాల అడ్డంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.



ప్రహరీ లేని నామాపూర్ ప్రాథమిక పాఠశాల

పాఠశాల వరండాను మద్యం ప్రియులు అడ్డగా ఉపయోగించుకుంటున్నారని పేర్కొంటున్నారు. మద్యం సేవిస్తున్న గ్రామస్తులు చూసినా నివారించ లేకపోతున్నారు. ఈ గొడవ తమకెందుకులే అని వారించేందుకు ఎవరూ ముందకు రావడం లేదు. పాఠశాలలో కనీస సౌకర్యాలు కూడా కరువయ్యాయి. మూత్రశాలలు లేవు. విద్యార్థులు మూత్ర విసర్జనకు బయటకు వెళ్లాల్సి వస్తుంది. ప్రహరీ నిర్మించాలని స్థానికులు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహరీ నిర్మించాలని కోరుతున్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

జగిత్యాల జోన్: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తేనే ప్రభుత్వానికి మనుగడ సాధ్యమని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి అన్నారు. జనవరి 7న గజ్వేల్ లో నిర్వహించే అయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. 2014లో ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, దాన్ని హరించేందుకు ప్రయత్నించడం సరికాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సంఘం నాయకులు గంగాధరి మహేశ్, సర్వ సతీశ్, గొల్లపెల్లి మహేశ్, మ్యాన పవన్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వాములు

గొల్లపల్లి: మండలంలోని లక్ష్మీపూర్ అయ్యప్ప సేవాసమితి, దాతల సహకారంతో శనివారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. సంజీవ నంబూద్రి గురుస్వామి, కాసం రాజశేఖర్, నేతృత్వంలో పూజలు చేశారు. గణపతి, సుబ్రహ్మణ్య, గౌరీదేవి, అయ్యప్ప స్వామికి పూజలు చేశారు. 18 కళశాలు స్థాపనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో 18 మెట్లపై పడిముట్టించారు. పూలు పండ్లు, పంచామృతాలతో స్వామివారికి అభిషేకం చేశారు. జగిత్యాల హెడ్‌కానిస్టేబుల్ మల్లయ్య చేసిన పోతలింగన్న నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అగ్నిగుండాలు నిర్వహించారు. గురుస్వాములు కన్నం అంజయ్య, కట్ట సత్యనారాయణ, గందె వేణు, అయ్యప్ప భక్త బృంద సభ్యులు రాజుకుమార్, నీలం సత్తయ్య, సంగెం తిరుపతి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పాల్గొన్న అయ్యప్ప భక్తులు

ఇంటర్వ్యూ



రమాదేవి
అంశం : స్త్రీనిధి రుణాలు
ఏపీఎం

ప్రశ్న: స్త్రీనిధి పథకం మహిళా సంఘాలకు ఏవిధంగా ఉపయోగ పడుతుంది. 2017–18 టార్గెట్ ఎంత?
జవాబు: స్త్రీనిధి పథకం మండలంలో 112 సంఘాలకు లాభదాయకంగా నిలుస్తుంది. 2017–18లో రుణ లక్ష్యం రూ.19 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.7.15 కోట్లు అందజేశాం.

ప్రశ్న: మండలంలో ఎన్ని మహిళా సంఘాలు ఉన్నాయి?
జవాబు: మండలంలో మొత్తం 1,262 సంఘాలు ఉన్నాయి.

ప్రశ్న: మహిళ సంఘాలు ఆర్థిక స్వాలంబన కోసం ఎన్ని లోన్లు అందించారు
జవాబు: ఈ మూడు నెలల వ్యవధిలో సుమారు రూ.70 లక్షల వడ్డీ లేని రుణాలు అందించాం.


ప్రశ్న: రుణాల రికవరీ ఎలా ఉంది?
జవాబు: మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తున్నారు. 3, 4 గ్రామాలు తప్పా 97 శాతం రికవరీ అవుతుంది.

- ధర్మపురి

గోదావరిలో భక్తుల రద్దీ

ధర్మపురి: ధర్మపురి గోదావరికి ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది తరలివచ్చారు. ముందుగా గోదావరిలో స్నానాలు ఆచరించారు. గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. అనంతరం శ్రీలక్ష్మీనృసింహుడి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. దేవస్థానం అధికారులు భక్తులకు అన్ని వసతులు కల్పించారు.





త్వరలో ఇంటింటికీ తాగునీరు

- ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



ప్రొసీడింగ్ కాపీ అందిస్తున్న ఎమ్మెల్యే

మెట్‌పల్లి: నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికి త్వరలోనే తాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. 4వార్డులో నెలకొన్న నీటి ఎద్దడిని పరిష్కరించడానికి బోరు నిర్మాణం కోసం ఏసీడీపీ నుంచి రూ.లక్ష నిధులు మంజూరు చేశారు. ప్రొసీడింగ్ కాపీని శనివారం రాత్రి కాలనీవాసులకు ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రజలకు నీటి సమస్య ఉండదన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు బర్ల సాయన్న తదితరులున్నారు.





పద్మశాలీలు ఉన్నతంగా ఎదగాలి




పోపా క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు


- ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్
- పోపా క్యాలెండర్ ఆవిష్కరణ

కోరుట్లటౌన్: పద్మశాలీలు ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా ఎదగాలని కోరుట్ల ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలీ సంఘంలో పోపా (ప్రొఫెషనల్స్ అండ్ అఫీషియల్స్ అసోసియేషన్)క్యాలెండర్–2018 ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పోపా సామాజిక కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులకు అండగా ఉండాలన్నారు. అయ్యప్ప, జ్ఞానసరస్వతీ, శనైశ్చర ఆలయాల చైర్మన్ అల్లె సంగయ్యతోపాటు ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరై ప్రతిభ చాటిన కార్టూనిస్టు పరమేశ్వర్, రచయిత్రి చిందం సునీత, కవితాగానంతో అలరించిన పిన్నంశెట్టి కవితను ఘనంగా సన్మానించారు. పోపా అధ్యక్ష, కార్యదర్శి కడకుంట్ల సదాశివ్, అందె శివప్రసాద్, ప్రతినిధులు వాసం భూమానందం, రాజేంద్రప్రసాద్, వెంకటరమణ, చాప కిషోర్, గుడ్ల మనోహర్, గుంటుక శ్రీనివాస్, ఆడెపు మధు, గడ్డం మధు, సదుబత్తుల హరిప్రసాద్, అల్లె నారాయణ, భానుమూర్తి, బోగ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.










12

మన కోరుట్ల

సాక్షి జగిత్యాల

సోమవారం I జనవరి I 1 I 2018



వెండితెర



తెలుగు

హలో: సాయికృష్ణ(మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి: లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;

హలో: కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;

ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి: లక్ష్మీ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

ఆకట్టుకున్న 'నూతన' కేక్‌లు

కోరుట్లటౌన్: నూతన సంవత్సర వేడుకలకు పలురకాలు కేక్‌లు ఆకట్టుకున్నాయి. ఆదివారం అమ్మకానికి తయారు చేసిన కేక్‌లు పట్టణవాసులు కొనుగోలు చేశారు. వివిధ ఆకారాల్లో కేక్‌లు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



ఫుట్‌బాల్ ఆకారంలో..



టోపీ ఆకారంలో..



టైటానిక్ కేక్..



బేకరీ వద్ద సందడి

Zone Guide

నేటి నుంచి రామానుజ సహస్రాబ్ది ఉత్సవాలు



మల్లాపూర్: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో రామానుజ సహస్రాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్నిఏ ర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల1 నుంచి 3 వరకు వరకు ఆలయంలోని స్వామి వారి సన్నిధిలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు శ్రీమాన్ వొద్దిపర్తి వెంకటరమణాచార్యులు తెలిపారు. 1 నుంచి 3 వరకు జరిగే ఉత్సవాల్లో స్వామి వారికి ఉద యం 5గంటలల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు సేవాకాలం, అష్టోత్తర పూజలు, చాత్మక తీర్థప్రసాద గోష్టి, సాముహిక విష్ణు సహస్ర నామపారాయణం, సాయమారాధన, శ్రీ గోధా అష్టోత్తర శతనామార్చన, హారతి–తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించనున్నారు.

డీ–40 నీటి మళ్లింపుపై ఫిర్యాదు

కోరుట్లరూరల్: కోరుట్ల మండలం మాదాపూర్ సర్పంచ్ దారిశెట్టి రాజేశం డీ–40 కెనాల్ నుంచి నీటిని మళ్లించి.. ఇదే మిటని అడిగితే దౌర్జన్యం చేసినట్లు ఎస్సారెస్పీ జేఈ సంతోష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీ–40 కెనాల్ ద్వారా గుమ్లాపూర్, వెంకటాపూర్, మాదాపూర్, పైడిమడుగు, సాతారం గ్రామాల్లోని ఆయకట్టు రైతులకు ఎస్సారెస్పీ నీరు అందుతుంది. వెంకటాపూర్–మాదాపూర్ శివారులో డీ–40 కెనాల్ నుంచి మాదాపూర్ చెరువుకు నీటి మళ్లింపు జరుగుతుండడాన్ని గమనించి మళ్లింపు ఆపేయాలని కింది గ్రామాల ఆయకట్టు రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని చెబితే మాదాపూర్ సర్పంచ్ దారిశెట్టి రాజేశం దౌర్జన్యం చేశారని జేఈ పేర్కొన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

గొడుగులు పంపిణీ

కోరుట్లటౌన్: కోరుట్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డు వెంట ఉన్న కూరగాయలు, చెప్పులు ,పండ్లు, అమ్ముకునే వారికి నీడను ఇచ్చే గొడుగులు ఉచితంగా అందజేశారు. వైస్ డిస్ట్రిక్ గవర్నర్ డా.రేకులపల్లి విజయ పుట్టినరోజు సందర్భంగా గొడుగులు వితరణ చేసినట్లు కోరుట్ల లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి ఉషాకిరణ్, ధనుంజయ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు డా.దిలీప్‌రావు, అన్నం అనీల్, మంచాల జగన్, ఎలిశెట్టి భూంరెడ్డి, నాగభూషణం, మధు, పోతని ప్రవీణ్, సభ్యులు పాల్గొన్నారు.

'భీమా కోరేగావ్'కు తరలిన నాయకులు

మల్లాపూర్: మహారాష్ట్రలోని 'భీమా కోరేగావ్(పూణే)'లో నిర్వహిస్తున్న ద్విశతాబ్ది క్రాంతి స్మృతిదినం ముగింపు బహిరంగ సభకు తరలివెళ్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఒబులాపూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి 'భీమా కోరేగావ్'కు ఆయన తరలివెళ్లారు. ఆయన మాట్లాడుతూ 1818లో జనవరి 1న భీమా కోరేగావ్‌లో మహర్ సైనికులు చేసిన పోరాటం చరిత్రలో గొప్ప విజయంగా నిలిచిపోయిందని కొనియాడారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు జంగం దినేశ్, బీవీఎం నాయకులు పడిగెల శోభన్, ఎడ్ల సాయన్న, పడిగెల గంగాధర్, సుధాకర్, ప్రసాద్, బద్దెన రూబిన్, జంగం మోహన్, కోరుట్ల చిన్న సాయబు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



'భీమా కోరేగావ్'కు వెళ్తున్న నాయకులు

పోరాటశీలి సి.ప్రభాకర్

- సీపీఐ జిల్లా కార్యదర్శి బోయిని అశోక్
- ఘనంగా సి. ప్రభాకర్ 24వ వర్ధంతి సభ

కోరుట్లటౌన్: ఢిల్లీకి వెళ్లి బీడీ కార్మికుల హక్కుల సాధనకు నిరంతర కృషి చేసిన పోరాట శీలి కామ్రేడ్ చిలివేరి ప్రభాకరని సీపీఐ జిల్లా కార్యదర్శి బోయిని అశోక్, రాష్ట్ర నాయకులు చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుతారి రాములు అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్‌లో సీపీఐ పట్టణ కార్యదర్శి యెన్నం రాధ అధ్యక్షతన చిలివేరి ప్రభాకర్ 24వ వర్ధంతి సభ జరిగింది. ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, స్తూపం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. అనాథలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయం కమిటీ ప్రతినిధులు ఎండీ మౌలానా, రాదం అశోక్, మ్యాదరి గణేశ్, నరేశ్, చాంద్‌పాషా, వాసాల గణేశ్, రాస భూమయ్య, రాచకొండ పెద్ద దేవయ్య, కస్తూరి రాజన్న, సామల్ల మల్లేశం, అల్లె నారాయణ, ఎల్ల రమేశ్, నాగమణి, కవిత, ప్రేమల, జమున, భూలక్ష్మి, లక్ష్మీబాయి, సత్తమ్మ, సులోచన పెద్ద సంఖ్యలో బీడీ కార్మికులు, పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



సి.ప్రభాకర్ స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

దరఖాస్తుల ఆహ్వానం

ఇబ్రహీంపట్నం : ప్రాథమిక పందుల పెంపకందారుల సంఘం ఏర్పాటు కోసం దరఖాస్తులు చేసుకోవాలని పశువైద్యాధికారి నరేశ్‌రెడ్డి ఆదివారం తెలిపారు. మండలంలోని పందుల, ఒడ్డెర, మొండిబండ, దొమ్మర, బండిబుక్కాల, ఎర్రమూర్తి, దేవర, సిక్కిలిగల్, వంశీరాజుల కులాలకు చెందిన వారు ఎవరైనా నరేఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకుంటే మండల సొసైటీగా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

నేత్రాలు సేకరణ

కోరుట్లటౌన్: కోరుట్ల పట్టణంలోని గాంధీరోడ్డుకు చెందిన రుద్ర మల్లయ్య, వెంకటసాయినగర్‌కు చెందిన కొండూరి శ్యాంసుందర్‌లు అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు ఇరువురి నేత్రాలు సేకరించి హైదరాబాద్‌లోని ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రికి తరలించినట్లు అంధత్వ నివారణ ప్రాజెక్టు చైర్మన్ మంచాల జగన్ ఆదివారం తెలిపారు. లయన్ ఎలిమిల్ల నారాయణ, జక్కని ధనుంజయ్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అరుణోదయ్‌కుమార్

అంశం : మిషన్‌కాకతీయ

ఏఈఈ, మెట్‌పల్లి



మెట్‌పల్లి:

ప్రశ్న: నాలుగో విడత కింద మెట్‌పల్లి, మల్లాపూర్ మండలాల్లో ఎన్ని చెరువులు ఎంపిక చేశారు?

జవాబు: మిషన్ కాకతీయ నాలుగో విడత కింద మల్లాపూర్‌లో 6, మెట్‌పల్లి మండలంలో 7 చెరువులు ఎంపిక చేశామని తెలిపారు. వీటి అభివృద్ధికి సుమారు రూ.3.20 కోట్ల వరకు నిధులు మంజూరయ్యాయి.

ప్రశ్న: మూడోవిడతలో ఎంపికైన చెరువుల పనులు పూర్తి కాలేదు. కారణం?

జవాబు: మల్లాపూర్ మండలంలో మూడు చెరువులు ఎంపిక చేయగా వాటి పనులు పూర్తయ్యాయి. మెట్‌పల్లి మండలంలో నాలుగు చెరువులకు రెండింటి పనులను పూర్తి చేయించాం. వేంపేటలో దుబ్బకుంట, బండలింగాపూర్‌లోని గుర్నాథుల కుంటల పనులు మిగిలి ఉన్నాయి. స్థానికంగా నెలకొన్న కొన్ని అభ్యంతరాలతో పనుల్లో జాప్యం జరుగుతుంది. వీటిని కూడా త్వరలో పూర్తిచేస్తాం.

ప్రశ్న: నాలుగో విడత పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు?

జవాబు: ప్రస్తుతం ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ సాగుతుంది. జనవరిలో దీనిని పూర్తిచేసి ఫిబ్రవరిలో పనులు మొదలుపెట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం.

నిందితులను అరెస్టు చేయాలి

- ఎండీ నజ్మోద్దీన్

కోరుట్లరూరల్: మల్లాపూర్ మండలంలోని మసీద్‌లో పవిత్ర గ్రంథం ఖురాన్‌ను తగులబెట్టిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ సోషల్ సర్వీసెస్ రాష్ట్ర మైనారిటీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎండీ నజ్మోద్దీన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐబీ గెస్ట్‌హౌజ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తులు మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, శాంతియుత వాతావరణాన్ని విషపూరితంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశం అన్నిమతాలకు నిలయమైన పవిత్ర దేశమని, ఇక్కడి సంస్కృతి ప్రపంచ దేశాల్లోనే గొప్పగా ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఘటనకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఆతీఖ్, మండల అధ్యక్షుడు అజహరుద్దీన్, ఇర్ఫాన్ ముఫ్తి, రియాజ్, పీస్ ఆఫ్ తెలంగాణ నాయకుడు ముజీబుర్ రహ్మాన్, సీనియర్ నాయకులు ముజఫర్ అహ్మద్, జహంగీర్ పాల్గొన్నారు.


పెద్దపల్లిలో మహిళల సంబురాలు


పెద్దపల్లిలో చిన్నారుల వేడుక


పెద్దపల్లిలో రంగులు అమ్ముతున్న మహిళ


పెద్దపల్లిలో కేక్ తీసుకొస్తున్న యువతి


పెద్దపల్లిలో రంగుల అద్దకం కొంటూ..


సిరిసిల్లలో రుమాల్ రోటీ తయారీ..


కరీంనగర్‌లోని ఎస్వీజేసీ కళాశాలలో..

కొత్త ఆశలు..
సరికొత్త ఆశయాలతో..
2017కు వీడ్కోలు పలుకుతూ..
పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ..
నవ వసంతానికి స్వాగతం పలుకుతూ..

విష్‌యూ ఏ హ్యాపీ న్యూ ఇయర్.. 2018..!!

ఉమ్మడి జిల్లాలో నూతన సంవత్సర వేడుకల జోష్ అంబరాన్ని అంటింది. ఎన్నో తీపిజ్ఞాపకాలను మిగిల్చుతూ.. కాలంతో పాటు కరిగిపోయిన 2017 సంవత్సరానికి ప్రజలు ఘన వీడ్కోలు చెప్పారు. సరికొత్త ఆశలు.. ఆశయాలతో నూతన సంవత్సరానికి గ్రాండ్‌గా స్వాగతం పలికారు. అర్ధరాత్రి12 తరువాత రోడ్లపైకి వచ్చిన యువత కేక్‌కట్ చేసి, బాణసంచా కాలుస్తూ.. 'హ్యాపీన్యూఇయర్' అంటూ చిందేశారు. కొంగొత్త సంవత్సరం ప్రతిఒక్కరికీ కలర్‌ఫుల్‌గా ఉండాలని కోరుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నా, పెద్ద ఇండ్ల వద్ద కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

న్యూ ఇయర్ జోష్

2017కు ఘన వీడ్కోలు • 2018కి గ్రాండ్ వెల్‌కమ్

చిందేసిన యువత • జోరుగా వ్యాపారాలు


జగిత్యాలలో ఓ బేకరీలో సందడి


పెద్దపల్లిలో చిందేస్తున్న యువకులు


సిరిసిల్లలో చికెన్ సెంటర్‌లో రద్దీ


సిరిసిల్లలో ఓ వైన్స్ ముందు మందుబాబులు


జగిత్యాలలో కేక్ కట్ చేస్తున్న ఎస్పీ అనంతశర్మ


పెద్దపల్లిలో న్యూ ఇయర్ వేడుకల్లో యువతులు


చిన్నారుల చిందు..


కరీంనగర్ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సంబురాలు..



కరీంనగర్ ట్రినిటీ కళాశాలలో...





కరీంనగర్ అల్ఫోర్స్ కళాశాలలో...